# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 292 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 05-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




అసెంబ్లీకి రా.. : జగన్‌కు మంత్రి అచ్చెన్న సవాల్



దివ్యాంగులకు 5 శాతం ఇందిరమ్మ ఇళ్లు

## 'తెలుగు చదువుకుంటేనే ఉద్యోగం'



❖తెలుగు భాషపై భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు.

❖తెలుగు చదువుకుంటేనే ఉద్యోగం ఇస్తామంటేనే తెలుగు చదువుతారని వ్యాఖ్యానించారు.

తెలుగు భాషపై భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలుగు చదువుకుంటేనే ఉద్యోగం ఇస్తామంటేనే తెలుగు చదువుతారని వ్యాఖ్యానించారు. మచిలీపట్నం కృష్ణా యూనివర్సిటీలో కృష్ణా తరంగ్ - 2025 ఉత్సవాలను ప్రారంభించారు. రామోజీ గ్రూపు సంస్థల అధినేత మిగతా 2లో

రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం

# సంతోషంగా ఉంటుంది

**చంద్రబాబుకు దేవుడంటే భయం, భక్తి లేవు: జగన్**

**తిరుమల లడ్డూపై సీఎం చంద్రబాబుది దుష్ప్రచారం**

**కల్తీ నెయ్యి ట్యాంకర్లు లోపలికి వెళ్లాయా అని సూటి ప్రశ్న**

కఠిన తనిఖీల తర్వాతే టీటీడీలోకి నెయ్యి ట్యాంకర్లు అనుమతిస్తారని వెల్లడి

దేవుడిని రాజకీయాల్లోకి లాగుతున్నారని విమర్శ

రైతుల పరిస్థితి చూస్తుంటే 'సేవ్ ఏపీ' అనాల్సి వస్తోంది: వైఎస్ జగన్

రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందన్న జగన్

చంద్రబాబు ప్రభుత్వం ఉచిత పంటల బీమాను నీరుగార్చిందని విమర్శ

ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు, గిట్టుబాటు ధరపై స్పష్టత లేదని మండిపాటు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతో రైతులు సంతోషంగా లేరని మాజీ సీఎం జగన్ తీవ్ర విమర్శలు చేశారు.

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై తాడేపల్లి లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగన్ ప్రభుత్వం పై మండిపడ్డారు.

ప్రజలకు వాస్తవాలు తెలియాలని, రైతు పరిస్థితి చూస్తే సీమకు ఎంతో అన్యాయం జరిగిందని అన్నారు.

ఏ ప్రభుత్వమైనా రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సంతోషంగా ఉంటుందని జగన్ చెప్పుకొచ్చారు.

సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, పండగాలా ఉండాల్సిన వ్యవసాయం.. చంద్రబాబు హయాంలో దండగగా మారిందని జగన్ విమర్శించారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతో రైతులు సంతోషంగా లేరని మాజీ సీఎం జగన్ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై తాడేపల్లి లోని మిగతా 2లో

## చంద్రబాబుపై కేసు మూసివేత డాక్యుమెంట్లను ఎందుకు బయట పెట్టడం లేదు?



- డాక్యుమెంట్లు బయటకు రాకుండా సీఐడీ ఎందుకు అడ్డుకుంటోంది?
- కోర్టు డాక్యుమెంట్లన్నీ పబ్లిక్ డాక్యుమెంట్లే
- వాటిని ఎవరైనా తీసుకోవచ్చు
- డాక్యుమెంట్ల కోసం వేసిన పిటిషన్‌పై ఉత్తర్వులివ్వండి
- ఏసీబీ కోర్టుకు నివేదించిన సీనియర్ న్యాయవాది పొన్నవోలు
- ఉత్తర్వులిస్తామన్న న్యాయస్థానం మిగతా 2లో

## పశ్చిమ దేశాలు మహిళల గౌరవాన్ని కించపరుస్తున్నాం

హిజాబ్ చట్టాన్ని గట్టిగా సమర్థించుకున్న ఇరాన్ అధినేత ఖొమేనీ

అమెరికాలో కుటుంబ వ్యవస్థ నాశనమైందంటూ వ్యాఖ్యలు

ఇస్లాంలో మహిళలకు అత్యున్నత గౌరవం ఉందని వెల్లడి



ఇరాన్ అత్యున్నత నేత అయాతుల్లా అలీ ఖొమేనీ మరోసారి హిజాబ్ చట్టాన్ని గట్టిగా సమర్థించుకున్నారు. పశ్చిమ దేశాలు సహా అమెరికాలోని పెట్టుబడిదారీ మిగతా 2లో

## ఐదేళ్లలో అణుయుద్ధం

వివాదాస్పద, ముక్కుసూటి వ్యాఖ్యలకు, గమ్మత్తైన జోస్యాలకు పెట్టింది పేరైన ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరోసారి నోరు విప్పారు.

రానున్న ఐదు నుంచి పదేళ్లలో ప్రపంచం అతి పెద్ద యుద్ధాన్ని చవిచూడటం ఖాయమని జోస్యం చెప్పారు.



వాషింగ్టన్: వివాదాస్పద, ముక్కుసూటి వ్యాఖ్యలకు, గమ్మత్తైన జోస్యాలకు పెట్టింది పేరైన ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరోసారి మిగతా 2లో

## రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలి



- హిందూ దేవుళ్లను అవమానించడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుందని విమర్శ
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను గాయపరిచేలా ఉన్నాయని వ్యాఖ్య
- హిందుగాళ్లు, బొందుగాళ్లు అంటే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో గుర్తుంచుకోండని హితవు

కాంగ్రెస్ పార్టీ హిందువులను, హిందూ దేవుళ్లను అవమానించడమే ధ్యేయంగా పెట్టుకున్నట్లు ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం మిగతా 2లో

ఆరు నెలల్లో 40 వేల కొలువులు..

# పదేళ్లు నేనే సీఎం

**యువతకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త**

**రాష్ట్ర అభివృద్ధికి,ప్రాజెక్టులకు సహకరించాలి**

**పదేళ్ల పాటు స్థిరమైన ప్రభుత్వం ఉంటుంది**

**హుస్నాబాద్ వేదికగా బీఆర్ఎస్‌పై గర్జన**

ఉత్తరాదిన బీజేపీ నన్ను పాప్యులర్ చేస్తున్నందుకు సంతోషంగా ఉంది

తన నేతృత్వంలోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లు ఉంటుందని వ్యాఖ్య

హిందూ దేవుళ్ళ మీద చేసిన వ్యాఖ్యలపై విమర్శలు రావడంపై స్పందన

హిందూ మతం వంటిదే కాంగ్రెస్ అని చెప్పే క్రమంలో చెప్పినట్లు వెల్లడి

రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ శుభవార్త అందించారు.

వచ్చే ఆరు నెలల్లో 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి తీరుతామని స్పష్టమైన హామీ ఇచ్చారు.

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో జరిగిన 'ప్రజాపాలన విజయోత్సవ సభ'లో ప్రసంగించిన ఆయన, తమ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని నిరూపిస్తామన్నారు.

"లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు..'కూలేశ్వరం'గా ఎందుకు మారింది?" అంటూ సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు.

కేసీఆర్, హరీశ్ రావులు తమ నియోజకవర్గాలైన గజ్వేల్, సిద్దిపేటలకు నిధులు తరలించుకుపోయి, ఉద్యమాలకు పురిటిగడ్డ అయిన హుస్నాబాద్‌ను పూర్తిగా విస్మరించారని ధ్వజమెత్తారు.



రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ శుభవార్త అందించారు. వచ్చే ఆరు నెలల్లో 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి తీరుతామని స్పష్టమైన హామీ ఇచ్చారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మిగతా 2లో

ప్రభుత్వాలు మారుతున్నా

## ఉప్పల్ పరిస్థితి మారట్లేదు

రాజీవ్, ఇందిర పేర్లేనా.. శ్రీకాంతాచారి పేరు ఏది?: కవిత ఫైర్

రవీంద్ర భారతిలో బాలు విగ్రహం ఉంటే తప్పేమిటని ప్రశ్న

దేవుళ్ల విషయంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను రాజకీయం చేయవద్దని విజ్ఞప్తి

ఒక్క ప్రాజెక్టుకైనా శ్రీకాంతాచారి పేరు పెట్టారా? అని కాంగ్రెస్‌ను ప్రశ్నించిన కవిత

అమరులను గౌరవిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి విస్మరించారని విమర్శ

ప్రాజెక్టులకు రాజీవ్, ఇందిర, మన్మోహన్ పేర్లు పెడుతున్నారని ఆరోపణ



తెలంగాణ ఉద్యమ అమరుడు శ్రీకాంతాచారి పేరును రాష్ట్రంలోని ఒక్క ప్రాజెక్టుకైనా పెట్టారా? అని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. అమరులను గౌరవిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఆ హామీని విస్మరించిందని ఆమె తీవ్రంగా విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులకు రాజీవ్‌గాంధీ, ఇందిరాగాంధీ, మన్మోహన్ సింగ్ వంటి వారి పేర్లను పెడుతోందే తప్ప, తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన వారిని గుర్తించడం లేదని ఆరోపించారు.నిజమైన త్యాగాలు చేసిన మిగతా 2లో

## వలసలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి



- అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టిన జైశంకర్
- ఆంక్షలు విధిస్తే ఆ దేశ సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశముందని వ్యాఖ్య
- నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరుదేశాలకు ప్రయోజనమన్న జైశంకర్

పశ్చిమ దేశాలలోని వలస వ్యతిరేక విధానాలపై విదేశాంగ శాఖ మంత్రి మిగతా 2లో

తెలుగు పాటకు అమరత్వాన్ని

## ప్రసాదించిన మహనీయులు

**వారికి కూడా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం: చంద్రబాబు**

ప్రముఖ సినీ నేపథ్య గాయకులు ఘంటసాల వెంకటేశ్వర రావు జయంతిని పురస్కరించుకొని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆయనను స్మరించుకున్నారు.

ఎక్స్ వేదికగా ఘంటసాలకు నివాళులు అర్పించారు.



ప్రముఖ సినీ నేపథ్య గాయకులు ఘంటసాల వెంకటేశ్వర రావు జయంతిని పురస్కరించుకొని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆయనను మిగతా 2లో

సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో కూడా

## భారీగా ఎంవోయూలు జరిగాయి

**విశాఖ సమ్మిట్‌తో 50 వేల ఉద్యోగాల అవకాశాలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం ఏపీ సచివాలయంలో జరిగింది. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మీడియాకు మంత్రి కందుల దుర్గేశ్ వివరించారు.

పెద్దఎత్తున వివిధ రంగాల్లో పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం ఏపీ సచివాలయంలో జరిగింది. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మీడియాకు మిగతా 2లో

## పశ్చిమ దేశాలు మహిళల గౌరవాన్ని కించపరుస్తున్నాం

విధానం మహిళల గౌరవాన్ని దెబ్బతీస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. దేశంలో మహిళలు హిజాబ్ నిబంధనలను బహిరంగంగా ధిక్కరిస్తున్న తరుణంలో, ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.పాశ్చాత్య దేశాల్లో మహిళలను ఒక వస్తువుగా చూస్తూ, వారి ఆత్మగౌరవాన్ని కాలరాస్తున్నారని ఖమేనీ విమర్శించారు. "మహిళల భద్రత, గౌరవం, మర్యాదను కాపాడటమే వారి హక్కులలో ప్రధానమైనది. దుష్ట పెట్టుబడిదారీ తర్కం మహిళల గౌరవాన్ని నాశనం చేస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. పశ్చిమ దేశాల్లో మహిళలు దోపిడీకి గురవుతున్నారని, సమాన పనికి పురుషుల కన్నా తక్కువ వేతనం పొందుతున్నారని ఆరోపించారు.అమెరికా సంస్కృతిపై విరుచుకుపడిన ఖమేనీ, అక్కడ కుటుంబ వ్యవస్థ పూర్తిగా నాశనమైందని అన్నారు.

## ఐదేళ్లలో అణుయుద్ధం

నోరు విప్పారు. రానున్న ఐదు నుంచి పదేళ్లలో ప్రపంచం అతి పెద్ద యుద్ధాన్ని చవిచూడటం ఖాయమని జోస్యం చెప్పారు. అది దాదాపుగా అణుయుద్ధమే అవుతుందని కూడా అభిప్రాయపడ్డారు. "బహుశా అది అతి త్వరలో జరగవచ్చు. 2030 నాటికే, లేదా అంతకుముందే మొదలైనా ఆశ్చర్యం లేదు. అందుకు ఆస్కారం చాలా ఎక్కువగా ఉంది"అని కూడా ఆయన చెప్పుకొచ్చారు. అయితే అది ఎలా మొదలవుతుందన్న దానిపై మాత్రం మస్క్ తన అభిప్రాయాన్ని వెల్లడించలేదు.అయితే తదుపరి యుద్ధం ఎక్స్‌లో జరిగిన సంభాషణలో ఒక యూజర్ ప్రశ్నకు బదులిస్తూ మస్క్ ఈ మేరకు భవిష్యవాణి వినిపించారు. అణు భయంతో భారీ యుద్ధాలకు దిగేందుకు దేశాలన్నీ భయపడుతున్నాయని సదరు యూజర్ చేసిన వ్యాఖ్యలతో మస్క్ ఏకీభవించలేదు. "యుద్ధం తప్పదు గాక తప్పదు. ఇప్పుడు, లేదంటే మహా అయితే పదేళ్లలోపే ప్రపంచం అతి పెద్ద యుద్ధాన్ని చవిచూడటం ఖాయం"అని చెప్పుకొచ్చారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడు కావడంలో మస్క్ కీలక పాత్ర పోషించడం తెలిసిందే. ఆయన ఎన్నికల ప్రచారానికి ఇతోధికంగా ఆర్థిక సాయం చేయడమే గాక ఎక్స్‌ను కూడా అందుకు విరివిగా వాడుకున్నారు.

## రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలి

వ్యక్తం చేశారు. హిందూ దేవుళ్లను అవమానించేలా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఆయన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను గాయపరిచేలా ఉన్నాయని అన్నారు. గతంలో కేసీఆర్ హిందూగాళ్లు, బొందుగాళ్లు అంటే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో గుర్తు చేసుకోవాలని అన్నారు. తెలంగాణలో రైతులకు ఒక న్యాయం, పారిశ్రామికవేత్తలకు మరొక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కాదని పారిశ్రామికవేత్తలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. హిల్ట్ పాలసీని హడావుడిగా తీసుకు వచ్చారని మండిపడ్డారు.హైదరాబాద్ నగరంలో ఇప్పటికే అనేక మౌలిక సమస్యలు ఉన్నాయని, ఇప్పుడు హిల్ట్ పేరుతో నగరంలో 9 వేల ఎకరాల్లో మల్టీపర్పస్ కమర్షియల్ కాంప్లెక్సులు నిర్మిస్తే జరగబోయే పరిణామాలను ముఖ్యమంత్రి అంచనా వేశారా అని నిలదీశారు. హైదరాబాద్ నగరాన్ని మరో బెంగళూరుగా మార్చాలని చూస్తున్నారా అని ప్రశ్నించారు.బెంగళూరులో ట్రాఫిక్ సమస్య కారణంగా పెట్టుబడులు వెనక్కి వెళ్లాయని గుర్తు చేశారు. ఇప్పుడు హైదరాబాద్‌ను కూడా అదే స్థితికి తీసుకురావాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో తాను ఏకైక మేధావినని గతంలో కేసీఆర్ నిర్ణయాలు తీసుకున్నారని, ఇప్పుడు మరొక మేధావి రేవంత్ రెడ్డి వచ్చారని విమర్శించారు.

## వలసలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి

ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టారు. వలసలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగులపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆయా దేశాల సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశం ఉందని, వారే నష్టపోతారని హెచ్చరించారు.చాలా సందర్భాల్లో వారే ఈ సమస్యను సృష్టించారని, కాబట్టి స్వయంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిభా ప్రవాహానికి అడ్డంకులు ఏర్పరచడం సరికాదని అభిప్రాయపడ్డారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలకు, ఆయా దేశాల్లోని సంక్షోభానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. వలసలకు సంబంధించి అమెరికా, ఐరోపా దేశాల్లో ఏమైనా ఆందోళనలు ఉంటే అవి ఆ దేశాలు అమలు చేసిన దీర్ఘకాలిక విధానాల ఫలితమే అన్నారు.గత రెండు దశాబ్దాలలో ఉద్దేశపూర్వకంగా, అన్నీ తెలిసే తమ వ్యాపారాలను వ్యూహాత్మకంగా విదేశాలకు విస్తరించాయని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ఈ సమస్యకు స్వయంగా వారే పరిష్కార మార్గాలు చూపించాలని అన్నారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరు దేశాలకు ప్రయోజనమని వారు గుర్తించాలని ఆయన అన్నారు. ప్రపంచం ఆధునాతన తయారీ రంగం వైపు మళ్లుతున్న కొద్దీ, నైపుణ్యం కలిగిన ప్రతిభ అవసరం పెరుగుతుందని అన్నారు. ఏ దేశం కూడా స్వయంగా సరిపడా సంఖ్యలో నిపుణులను వేగంగా తయారు చేయలేదని అన్నారు.

## 'తెలుగు చదువుకుంటేనే ఉద్యోగం'

రామోజీరావు జయంతి సందర్భంగా తెలుగు భాషను ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉత్తర, ప్రత్యుత్తరాలు చేసేలా ఉండాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సూచించారు. అదే రామోజీరావుకి ఇచ్చే ఘన నివాళి అని తెలిపారు.ఇంగ్లీష్ వాళ్లు వారి భాషను అధికార భాషగా ఏర్పాటు చేసుకుని పాలన చేశారని... మనం తెలుగు వాళ్లం కాబట్టి తెలుగును పరిపాలన భాషగా చేసుకోవాలని సూచించారు. భారతీయ భాషలను కాపాడాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆలోచిస్తున్నారని చెప్పుకొచ్చారు. మెడికల్, ఇంజనీరింగ్ బోధన ఆయా మాతృభాషల్లో జరిగేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. మనకు ఇంగ్లీష్ మాట్లాడటం రాకపోయినా పేపర్ మీద రాసుకుని మాట్లాడతారని పేర్కొన్నారు వెంకయ్య నాయుడు.ఇంగ్లీష్ మాట్లాడితేనే గొప్ప అని కొంతమంది భావిస్తున్నారని.. ముందు మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలని... ఆ తర్వాత సోదర భాషలు నేర్చుకోవాలని కోరారు. తాను చదువుకునే రోజుల్లో తెలియక హిందీ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నానని గుర్తుచేశారు. తాను వీధి బడిలో చదువుకుని... ఉప రాష్ట్రపతి వరకు వెళ్లానని తెలిపారు. దేశంలో 22 భాషలు ఉన్నాయని... రాజ్యసభలో ఈ భాషలోనైనా మాట్లాడవచ్చునే ఉత్తర్వులు ఇచ్చామని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

## చంద్రబాబుపై కేసు మూసివేత డాక్యుమెంట్లను ఎందుకు బయట పెట్టడం లేదు?

అవినీతి, అక్రమాలకు పాల్పడినందుకు చంద్రబాబుపై గత ప్రభుత్వం నమోదు చేసిన కేసులను మూసివేసిన విజయవాడ ఏసీబీ కోర్టు.. అందుకు సంబంధించిన కాపీలను బహిర్గతం చేయకపోవడంపై సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి తీవ్ర అభ్యంతరం తెలిపారు. కోర్టులో ఏదీ రహస్యం కాదన్నారు. చంద్రబాబుపై కేసుల మూసివేతకు సంబంధించిన డాక్యుమెంట్ల కాపీలను బహిర్గతం చేయడాన్ని సీఐడీ ఎందుకు వ్యతిరేకిస్తోందని ప్రశ్నించారు. డాక్యుమెంట్ల కాపీలు బయటపెట్టే విషయంలో సీఐడీ ఎందుకు జంకుతోందని నిలదీశారు. ఏదో గూడుపుఠాణి లేకుంటే కోర్టు తీర్పు కాపీలను బయటకు రాకుండా చేయాల్సిన అవసరం ప్రాసిక్యూషన్‌కు ఏముందని ప్రశ్నించారు. ప్రతి విషయాన్ని తెలుసుకునే హక్కు ప్రజలకు ఉందని, అది న్యాయపాలనలో భాగమని స్పష్టం చేశారు. కోర్టులోని ప్రతి డాక్యుమెంట్ పబ్లిక్ డాక్యుమెంటేనని, అది కక్షిదారులు, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తి కాదని తెలిపారు. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు సైతం చాలా స్పష్టంగా చెప్పిందని ఆయన ఏసీబీ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. కోర్టు రికార్డులను ఏ వ్యక్తి అయినా నిబంధనలకు అనుగుణంగా తీసుకోవచ్చని, వాటిని తిరస్కరించే అధికారం ఎవరికీ లేదని పొన్నవోలు కోర్టుకు వివరించారు. చార్జిషీట్, ఎఫ్ఐఆర్‌లతో సహా అన్ని రికార్డులను థర్డ్ పార్టీ తీసుకోవచ్చున్నారు. ఈ విషయంలో ఏ చట్టంలోనూ నిషేధం లేదని నివేదించారు. ఎవిడెన్స్ చట్టం ప్రకారం సహేతుక కారణం చూపి ఏ వ్యక్తయినా కూడా కోర్టు డాక్యుమెంట్లను తీసుకోవచ్చని కేకే వేలుస్వామి వర్సెస్ పళని స్వామి కేసులో సుప్రీంకోర్టు చాలా స్పష్టమైన తీర్పు ఇచ్చిందని వివరించారు. కోర్టు డాక్యుమెంట్లు కేవలం ప్రాసిక్యూషన్, నిందితులకే పరిమితం కాదని, ఫిర్యాదుదారులు, కేసుతో సంబంధం ఉన్న వ్యక్తులు, సదుద్దేశం ఉన్నవారు ఎవరైనా కూడా తీసుకోవచ్చని ఎన్.శివశంకరయ్య వర్సెస్ స్టేట్ ఆఫ్ కర్ణాటక కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని కూడా ఆయన తెలిపారు. కేవలం పార్ట్-1 కేసు డైరీని మాత్రమే బహిర్గతం చేయకూడదని, మిగిలిన ఏ డాక్యుమెంట్‌నైనా తీసుకోవచ్చని పొన్నవోలు కోర్టుకు వివరించారు. కోర్టు డాక్యుమెంట్లను తీసుకునే విషయంలో లోకస్ స్టాండీ (జోక్యం చేసుకునే హక్కు) వాదనకు ఎంతమాత్రం ఆమోదయోగ్యత లేదన్నారు.

## అసెంబ్లీకి రా.. : జగన్‌కు మంత్రి అచ్చెన్న సవాల్

అధికారం పోయే సరికి మాజీ సీఎం వైఎస్ జగన్‌కు రైతులు గుర్తుకువచ్చారా అని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.వివిధ పంటల నష్టంపై వైసీపీ నేతలు చేపట్టిన ఆందోళనలు, ధర్నాలపై ఆయన కౌంటర్ ఇచ్చారు. జగన్ హయాంలో వ్యవసాయశాఖకి తాళం వేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం 105 శాతం ఈ క్రాప్ చేసి దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ఏపీ నిలిచిందని అచ్చెన్న తెలిపారు. ప్రభుత్వం నేచురల్ ఫార్మింగ్‌కి పెద్దపీట వేస్తోందని తెలిపారు. జగన్‌కేమైనా అనుమానాలుంటే అసెంబ్లీకి రావాలని మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు.

## దివ్యాంగులకు 5 శాతం ఇందిరమ్మ ఇళ్లు

దివ్యాంగులకు 5% ఇందిరమ్మ ఇళ్లు కేటాయించేలా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. రేకుర్తిలోని బధిరుల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం రూ.50 కోట్లు కేటాయించిందని, దివ్యాంగులైన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని అన్ని బధిరుల ఆశ్రమ పాఠశాలల్లో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇంటర్ తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# ఆరు నెలల్లో 40 వేల కొలువులు.. పదేళ్లు నేనే సీఎం

జరిగిన 'ప్రజాపాలన విజయోత్సవ సభ'లో ప్రసంగించిన ఆయన, తమ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని నిరూపిస్తామన్నారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు."లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు.. ఇవాళ 'కూలేశ్వరం'గా ఎందుకు మారింది?" అంటూ సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. కేసీఆర్, హరీశ్ రావులు తమ నియోజకవర్గాలైన గజ్వేల్, సిద్దిపేటలకు నిధులు తరలించుకుపోయి, ఉద్యమాలకు పురిటిగడ్డ అయిన హుస్నాబాద్‌ను పూర్తిగా విస్మరించారని ధ్వజమెత్తారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో హుస్నాబాద్ రూపురేఖలు మారుస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు. రాష్ట్రంలోని పాతబడిన ఐటీఐల స్థానంలో, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు రూ.2000 కోట్లతో అడ్వాన్స్‌డ్ ట్రెయినింగ్ సెంటర్లు (ఏటీసీ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. హుస్నాబాద్ సభకు ముందు, ముఖ్యమంత్రి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. "గతంలో గుజరాత్ మోడల్ అభివృద్ధికి అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఎలా సహకరించారో, ఇప్పుడు మీరు తెలంగాణ మోడల్‌ను దేశానికి ఆదర్శంగా నిలిపే మా ప్రయత్నానికి అలాగే చేయూతనివ్వాలి" అని రేవంత్ రెడ్డి ప్రధానిని కోరారు. హైదరాబాద్-బెంగళూరు-చెన్నై బుల్లెట్ ట్రైన్ కారిడార్, మెట్రో రైల్ రెండో దశ, రీజినల్ రింగ్ రోడ్ ఉత్తర భాగం వంటి ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు కేటాయించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. అనంతరం పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ "రాష్ట్రంలో పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుంది. రెండు టర్ములు నేనే ముఖ్యమంత్రిగా కొనసాగుతాను" అని ధీమా వ్యక్తం చేశారు.ఉత్తర భారతదేశంలో బీజేపీ తనను పాప్యులర్ చేస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులను ఆయన కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వం తన నేతృత్వంలో కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. నిన్న డీసీసీ అధ్యక్షుల సమావేశంలో తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.హిందూ సమాజం వంటిదే కాంగ్రెస్ పార్టీ అని అంతర్గతంగా జరిగిన కార్యక్రమంలో తాను పేర్కొన్నానని ఆయన అన్నారు. పార్టీ నేతగా ఎలా పని చేయాలనే అంశాన్ని వివరిస్తున్న క్రమంలో తాను చేసిన వ్యాఖ్యలపై విమర్శలు చేయడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ డిపాజిట్ కోల్పోయిందని, ఆ ఆవేదనతోనే తన వ్యాఖ్యలను వివాదాస్పదం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన అంశాలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.హిందూ మతంలో కోట్లాది మంది దేవతలు ఉన్నారని, వివాహం కానివారికి హనుమంతుడు, రెండు పెళ్లిళ్లు చేసుకునేవారికి మరొక దేవుడు, మద్యపానం చేసేవారికి ఇంకొక దేవుడు ఉన్నారని, అదేవిధంగా మల్లమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ వంటి దేవతలు కూడా ఉన్నారని డీసీసీ అధ్యక్షుల సమావేశంలో ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. కల్లు పోసి, కోడిని బలిచ్చే వారికి ఒక దేవుడు, పప్పన్నం తినేవారికి సైతం ఒక దేవుడు ఉన్నారని, మనకు అన్ని రకాల దేవుళ్లు ఉన్నారని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సంతోషంగా ఉంటుంది

తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగన్ ప్రభుత్వం పై మండిపడ్డారు.ప్రజలకు వాస్తవాలు తెలియాలని, రైతు పరిస్థితి చూస్తే సీమకు ఎంతో అన్యాయం జరిగిందని అన్నారు.ఏ ప్రభుత్వమైనా రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సంతోషంగా ఉంటుందని జగన్ చెప్పుకొచ్చారు.సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, పండగాలా ఉండాల్సిన వ్యవసాయం.. చంద్రబాబు హయాంలో దండగగా మారిందని జగన్ విమర్శించారు. తన హయాంలో రైతులకు ఉచిత పంటల బీమా హక్కు లభించిందని, కేవలం 19 నెలల పాలనలో 17 సార్లు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా 84 లక్షల మంది రైతులలో 19 లక్షల మందికి మాత్రమే పంటల బీమా అందిందని జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు పాలనలో రైతు జీవితాలు భిన్నమవయ్యాయని, బాబు పాలనలో పెండింగ్‌లో ఉన్న రూ.1100 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బాకాయిలను తమ హయాంలో చెల్లించామని, ఉచిత పంటల బీమా కోసం తమ హయాంలో రూ.7800 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.అలాగే కూటమి ప్రభుత్వ పాలనలో కలుషిత నీరు, ఆహారం తీసుకొని ప్రాణాలు కోల్పుతున్నవారి సంఖ్య పెరిగిందని, ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లు, హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ వల్ల వందల మంది విద్యార్థుల ప్రాణాలు కోల్పోయారని, అయినా ప్రభుత్వ స్కూళ్లు, హాస్టళ్లలో ఏ మాత్రం భోజనం బాగోలేదని మాజీ సీఎం జగన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని వైసీపీ అధినేత జగన్ స్పష్టం చేశారు. దీనిని పూర్తిగా దుష్ప్రచారంగా అభివర్ణించిన ఆయన, దేవుడిని కూడా రాజకీయాల్లోకి లాగుతున్నారని మండిపడ్డారు. దేవుడంటే భక్తి, భయం లేని చంద్రబాబు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, "కల్తీ నెయ్యి ఆరోపణలు ఉన్న ఆ ట్యాంకర్లు ప్రసాదం తయారుచేసే పోటులోకి వెళ్లాయా? అందుకు మీ దగ్గర ఆధారాలు ఉన్నాయా?" అని సూటిగా ప్రశ్నించారు. టీటీడీలోకి వచ్చే ప్రతి నెయ్యి ట్యాంకర్‌ను కఠినమైన తనిఖీలకు గురిచేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఎన్ఏబీఎల్ సర్టిఫికేషన్ ఉన్నప్పటికీ, టీటీడీ సొంత ల్యాబ్‌లో కూడా పరీక్షలు పాస్ అయితేనే ఆ నెయ్యిని వినియోగానికి స్వీకరిస్తారని వివరించారు.నాణ్యతా ప్రమాణాలు పాటించని ట్యాంకర్లను వెనక్కి పంపడం ఒక సాధారణ ప్రక్రియ అని జగన్ తెలిపారు. గతంలో చంద్రబాబు హయాంలో 17 సార్లు, తమ ప్రభుత్వ హయాంలో 18 సార్లు ట్యాంకర్లను తిప్పి పంపిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఇంతటి పటిష్టమైన భద్రతా, నాణ్యతా ప్రమాణాలు అమల్లో ఉండగా కల్తీ జరిగిందని ఎలా అంటారని నిలదీశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే పవిత్రమైన ప్రసాదంపై ఆరోపణలు చేస్తున్నారని జగన్ అన్నారు.రాష్ట్రంలో రైతుల పరిస్థితిని చూస్తుంటే 'సేవ్ ఆంధ్రప్రదేశ్' అనాల్సిన దుస్థితి నెలకొందని వైసీపీ అధినేత జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వ పాలనలో రైతుల జీవితాలు ఛిన్నాభిన్నమయ్యాయని, పండుగలా ఉండాల్సిన వ్యవసాయం దండగలా మారిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈరోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వ విధానాలను తూర్పారబట్టారు.రైతు సంతోషంగా ఉంటేనే రాజ్యం సంతోషంగా ఉంటుందని జగన్ అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రైతులకు ఉచిత పంటల బీమాను ఒక హక్కుగా అందించామని, దీని కింద రూ.7,800 కోట్లు చెల్లించామని గుర్తుచేశారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం ఉచిత పంటల బీమాకు ఉరి వేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో 84 లక్షల మంది రైతులుంటే కేవలం 19 లక్షల మందికి మాత్రమే బీమా సౌకర్యం కల్పించారని పేర్కొన్నారు. రూ.1,100 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు పేరుకుపోయాయని, వాటిని ఎప్పుడు చెల్లిస్తారో ప్రభుత్వం చెప్పడం లేదని ప్రశ్నించారు.ఎన్నికల ముందు పెట్టుబడి సాయం కింద ఏటా రూ. 20,000 ఇస్తామని హామీ ఇచ్చి, రెండేళ్లలో రూ. 40,000కు బదులుగా కేవలం రూ. 10,000 మాత్రమే ఇచ్చారని జగన్ దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని, దళారులు రైతులను దోచుకుంటున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందని మండిపడ్డారు. మొంథా తుపాను విషయంలో ప్రభుత్వం హడావుడి చేసిందని, ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప రైతులకు చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే ఈ విషయాలు వెల్లడిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాడు పరిశ్రమలకు రాయతీపై విలువైన భూములు కేటాయించారని.. హైదరాబాద్, శివారు ప్రాంతాల్లో భూముల ధరలు ఇపుడు భారీగా పెరిగాయని తెలిపారు. జీడిమెట్ల ప్రాంతంలోని పారిశ్రామిక వాడలో రూ.75 వేల కోట్ల వరకు విలువ చేసే భూములు ఉన్నాయని మాజీ మంత్రి అన్నారు. రెండేళ్లలో ఒక్క ఇందిరమ్మ ఇళ్లు కూడా కట్టలేదని విమర్శించారు.

# తెలుగు పాటకు అమరత్వాన్ని ప్రసాదించిన మహనీయులు

స్మరించుకున్నారు.ఎక్స్ వేదికగా ఘంటసాలకు నివాళులు అర్పించారు. తన ఎక్స్ ఖాతాలో సీఎం చంద్రబాబు నాయుడు పోస్ట్ చేస్తూ "తెలుగు పాటకు అమరత్వాన్ని ప్రసాదించిన ఘంటసాల వెంకటేశ్వరరావుగారి జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పిస్తున్నాను. ఆయన కేవలం సినీ నేపథ్య గాయకుడు మాత్రమే కాదు, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని జైలుకు కూడా వెళ్లిన దేశభక్తుడు. తెలుగు రాష్ట్ర సాధన కోసం సైతం తన గానంతో ఉద్యమానికి ఊపిరినిచ్చిన తెలుగు వెలుగు ఘంటసాల మాస్టారి కళాసేవను, దేశ సేవను ఈ సందర్భంగా స్మరించుకుందాం." అన్నారు.ఘంటసాల వెంకటేశ్వర రావు తెలుగు సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన సంగీత దర్శకులు. తన గాత్రంలో ప్రపంచ నలుమూలలా అభిమానులను సంపాదించుకున్నారు. వినసొంపుగా రాగాలను పలికించడంలోనే కాదు భావత్మాకతను కూడా తన గాత్రంలో ప్రతిబింబించిన మహనీయులు. ఘంటసాల వెంకటేశ్వర రావు 1922 డిసెంబర్ 4 న గుడివాడ సమీపంలోని చౌటపల్లి గ్రామంలో ఘంటసాల సూర్యనారాయణ, రత్నమ్మ అనే బ్రాహ్మణ దంపతులకు జన్మించారు. వీరి వంశ జన్మ స్థలం కృష్ణా జిల్లాలోనే ఉన్న ఘంటసాల గ్రామం. అక్కడి నుంచే వారు చౌటపల్లికి వలస వెళ్ళారు. నేటికీ వారి వంశీకులు ఘంటసాల గ్రామంలో ఆలయ పూజారులుగా ఉన్నారు. సూర్యనారాయణ మృదంగం వాయిస్తూ, భజనలు చేసేవారు. అతను ఘంటసాలను భుజం పైన కూర్చోబెట్టుకొని పాటలు పాడుతూ సంగీత సభాస్థలికి తీసుకెళ్ళేవారు. ఘంటసాల అక్కడ జరుగుతున్న భజనలు వింటూ పాటలు పాడుతూ నాట్యం చేసేవారు. ఘంటసాల నాట్యానికి ముగ్ధులయి అతన్ని బాల భరతుడు అని పిలిచేవారు. ఘంటసాల జన్మతః వచ్చిన గంభీరమైన స్వరంతో, పట్రాయని సీతారామశాస్త్రి (సాలూరు చిన్న గురువు) వద్ద క్షుణ్ణమైన శాస్త్రీయ సంగీత శిక్షణతో, తెలుగు సినీ సంగీతము ఒక విభిన్నమైన వ్యక్తిత్వాన్ని సంతరించుకోవడానికి దోహదపడ్డారు. ఘంటసాల తెలుగు సినిమా తొలితరం నేపథ్యగాయకులలో ఒకరు. వ్యాఖ్యానంతో సహా ఆయన ఆలపించిన భగవద్గీత తెలుగు నాట అత్యంత ప్రజాదరణ పొందినది.ఏపీలో కూటమి ప్రభుత్వం ఓ పక్క సంక్షేమం, మరో పక్క రాష్ట్రాభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తున్న సంగతి తెలిసిందే. వృద్ధులు, ఒంటరి మహిళలు, పిల్లలు..ఇలా అన్ని వర్గాలకు ఏదో ఒక సంక్షేమ పథకం అందేలా సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలతో పాటు మరెన్నో హామీలు అమలు చేస్తున్నారు.ముఖ్యంగా ఏపీఎస్ఆర్టీసీలో నిర్దేశిత బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించే పథకంపై యావత్ మహిళాలోకం ప్రశంసలు కురిపిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ఆ పథకాన్ని దివ్యాంగులకూ వర్తింపజేస్తూ సీఎం చంద్రబాబు తీపి కబురు చెప్పారు.దివ్యాంగులపై సీఎం చంద్రబాబు వరాల జల్లు కురిపించారు. స్థానిక సంస్థల్లో, కార్పొరేషన్స్-పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్‌లో కనీసం ఒక దివ్యాంగ ప్రతినిధిని నామినేట్ చేస్తామని చంద్రబాబు చెప్పారు.

# సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో కూడా భారీగా ఎంవోయూలు జరిగాయి

మంత్రి కందుల దుర్గేశ్ వివరించారు. సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో కూడా భారీగా ఎంవోయూలు జరిగాయని గుర్తుచేశారు. పెద్దఎత్తున వివిధ రంగాల్లో పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లోనే కాకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ఈ 18 నెలల్లో ఇచ్చామని తెలిపారు మంత్రి కందుల దుర్గేశ్.రూ.20,440 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని అన్నారు. 26 సంస్థలు తమ యూనిట్ల ఏర్పాటుకు అంగీకరించాయని వివరించారు. విశాఖ సమ్మిట్ ద్వారా 50వేల ఉద్యోగాలు వస్తాయని భావించామని అన్నారు. తమ ప్రభుత్వం ద్వారా ఎర్లీబర్డ్ ఇన్సెంటివ్‌లు కూడా ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎంవోయూలు సరైన దిశలో అమలు చేయడానికి సీఎం, మంత్రివర్గ ఉపసంఘం, మంత్రులు ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. వీటన్నింటిని వరల్డ్ ఎకనామిక్ ఫోరంతో ప్రెజెంట్ చేయడానికి కృషి చేయాలని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. ఇన్నిపెట్టుబడులు రావడానికి కారణం తమ ప్రభుత్వానికి పెరిగిన క్రెడిబిలిటీనే కారణమని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.ఎనర్జీ సెక్టర్‌లో 40శాతం ఎంవోయూలు జరిగాయని మంత్రి టీజీ భరత్ వ్యాఖ్యానించారు. ఎంవోయూలు ఫాలోఅప్‌కు ఇవాళ(గురువారం) రివ్యూ జరిగిందని తెలిపారు. పోర్టల్‌లో ఎంవోయూలు అప్‌లోడ్ చేశామని.. ఇవీ ఏ స్థాయిలో ఉన్నాయో ఎప్పటికప్పుడు తెలిసేలా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరానికి వెళ్లే లోపు వీలైనన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. జనవరి 18వ తేదీలోగా గ్రౌండ్ చేయడం ద్వారా రూ. 1000 కోట్ల పెట్టుబడి ఏపీకి వస్తే వారికి ఓ ఆఫీసర్ ప్రత్యేకంగా ఫాలోఅప్ అవుతారని చెప్పుకొచ్చారు మంత్రి టీజీ భరత్.ప్రపంచం మొత్తంలో విశాఖపట్నంలో ఏర్పాటు చేసే గూగుల్‌కు ఒక బజ్ వచ్చిందని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో తాము ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మంత్రులు, పారిశ్రామిక వేత్తలు, అధికారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకున్నారని తెలిపారు. విశాఖపట్నం సమ్మిట్‌లో 30శాతం గ్రౌండ్ అయితే ఏపీ అద్భుతాలు సాధించినట్లేనని వివరించారు. ఈ పరిశ్రమలు అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాల్సిందేనని చంద్రబాబు ఆదేశించారని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.భారతదేశాన్ని సందర్శించే ప్రముఖులు ప్రతిపక్ష నాయకుడిని కలవడం అనేది ఒక సంప్రదాయంగా ఉండేది. కానీ ప్రస్తుతం ఆ సంప్రదాయాన్ని పాటించడం లేదని లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలో ఈ సంప్రదాయం కొనసాగిందని ఆయన పేర్కొన్నారు. "కానీ ఈ రోజుల్లో, విదేశీ ప్రముఖులు వచ్చినప్పుడు, నేను విదేశాలకు వెళ్లినప్పుడు, ప్రతిపక్ష నాయకుడిని కలవవద్దని ప్రభుత్వం వారికి సూచిస్తోంది. ఇది వారి విధానం, వారు ఎల్లప్పుడూ ఇలానే చేస్తున్నారు" అని రాహుల్ గాంధీ విమర్శించారు.

### రష్యా అధ్యక్షుడి పర్యటనపై రాహుల్ వ్యాఖ్యలు

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పర్యటనపై రాహుల్ గాంధీ స్పందిస్తూ, "మాకు అందరితోనూ సంబంధాలు ఉన్నాయి. ప్రతిపక్ష నాయకుడు భిన్నమైన దృక్పథాన్ని అందిస్తారు. మేము కూడా భారత దేశానికి ప్రాతినిధ్యం వహిస్తాము. ఇది కేవలం ప్రభుత్వం మాత్రమే చేసే పని కాదు. బయట నుంచి వచ్చే వ్యక్తులను ప్రతిపక్షం కలవడానికి ప్రభుత్వం ఇష్టపడదు." అని రాహుల్ గాంధీ అన్నారు. "మోడీ, విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ నియమాన్ని పాటించడం లేదు. ఇది వారి అభద్రతా భావం ' అని రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు.కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. విదేశీ ప్రతినిధులు భారత్‌కు వచ్చినప్పుడు ప్రతిపక్ష నేతతో సమావేశం కాకుండా కేంద్రం అడ్డుకుంటోందని ఆయన విమర్శించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ దేశ పర్యటనకు కొన్ని గంటల ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన రాహుల్, గతంలో విదేశీ ప్రతినిధులు దేశానికి వస్తే ప్రతిపక్ష నాయకుడితో సమావేశమవడం ఒక సంప్రదాయంగా ఉండేదని గుర్తుచేశారు. వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలోనూ ఈ పద్ధతి కొనసాగిందని తెలిపారు. అయితే, ప్రస్తుత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఈ సంప్రదాయాన్ని పక్కనపెట్టిందని ఆరోపించారు."విదేశీ ప్రతినిధులతో మమ్మల్ని కలవకుండా ప్రభుత్వం అడ్డుకుంటోంది. ప్రతిపక్ష నేతతో మాట్లాడొద్దని వారికి సూచిస్తోంది. ప్రభుత్వం తన అభద్రతాభావం కారణంగానే ఇలా చేస్తోంది" అని రాహుల్ పేర్కొన్నారు. ఈ దేశానికి కేవలం ప్రభుత్వమే కాదని, ప్రతిపక్షం కూడా ప్రజల గొంతుక అని ఆయన అన్నారు. జాతీయ అంశాలపై ప్రతిపక్షాల అభిప్రాయాలకు కూడా విలువ ఇవ్వాలని సూచించారు. ప్రధాని మోదీ, విదేశాంగ శాఖ దీనికి అనుమతించడం లేదని ఆయన స్పష్టం చేశారు.రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇవాళ సాయంత్రం భారత్‌కు రానున్నారు. ఆయనకు ప్రధాని మోదీ విందు ఇవ్వనున్నారు. శుక్రవారం ఇరు

# ప్రభుత్వాలు మారుతున్నా ఉప్పల్ పరిస్థితి మారట్లేదు

తెలంగాణ బిడ్డల పేర్లు చిరస్థాయిగా నిలిచిపోయేలా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని కవిత అన్నారు. తెలంగాణ జాగృతి ఎల్లప్పుడూ అమరుల ఆశయ సాధన కోసం, వారి త్యాగాలను స్మరించుకోవడం కోసం పనిచేస్తుందని ఆమె స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఉప్పల్ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను పరిశీలించి పనుల ఆలస్యానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉప్పల్ ఫ్లై ఓవర్ ను 8 ఏళ్లుగా కడుతూనే ఉన్నారని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా కానీ ఉప్పల్ ప్రజల పరిస్థితి మారటం లేదని విమర్శించారు. ఈ అంశంపై తాను శాసన మండలిలో ప్రశ్నిస్తే...మంత్రి కోమటి రెడ్డి స్పందించారని త్వరలోనే సమీక్ష చేసి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు.ఆ తర్వాత కాంట్రాక్టర్ ను మార్చారో లేదో తెలియదు కానీ ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్లు ఉందన్నారు. జాగృతి జనం బాటలో భాగంగా ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తేవటానికి ఇక్కడకు వచ్చామని చెప్పారు. ఘట్కేసర్ వరకు ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ ఫ్లై ఓవర్ నిర్మిస్తున్నారని అన్నారు. 8 ఏళ్లుగా కడుతున్నారంటే ప్రజల పట్ల ప్రభుత్వాలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో తెలుస్తోందని ఎద్దేవా చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కో ఆర్డినేషన్ లేకపోవటం కారణంగానే ఆలస్యమవుతోందని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనులు పూర్తి చేయించాలని కోరారు. ఈ ప్రాంత ఎంపీ ఈటల రాజేందర్ ఇక్కడకు వచ్చి పరిస్థితిని చూడాలన్నారు. సెంట్రల్ ప్రాజెక్ట్ కనుక బీజేపీ ఎంపీ ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూడా ఇక్కడకు వచ్చి నిరసన తెలిపి వెంటపడి పనులు చేయించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, లేదంటే మా సంస్థ తరఫున మేమే ప్రభుత్వం వెంట పడి పనులు చేయిస్తామని వ్యాఖ్యానించారు.హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ప్రాంగణంలో దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఉంటే తప్పేమిటని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, కొణిజేటి రోశయ్య, ఎస్పీ బాలు ఒక ప్రాంతానికి చెందిన వారని అన్నారు. ఈ దేశానికి వారు ఒక సంపద అని వ్యాఖ్యానించారు. కాబట్టి బాలు విగ్రహాన్ని రవీంద్ర భారతిలో పెట్టడంలో తప్పేమి లేదని అన్నారు.తెలంగాణ సెంటిమెంట్‌తో మరోసారి బీఆర్ఎస్ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. దేవుళ్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన సామెతను రాజకీయం చేయడం తగదని అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బీఆర్ఎస్ కోసమే పనిచేస్తున్నట్లున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.హిల్ట్ (హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ (ట్రాన్స్‌ఫర్మేషన్) పాలసీ ద్వారా హైదరాబాద్ నగరంలో సామాన్యులకు భూముల ధరలు అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు. నగరం కూడా కాలుష్యరహితంగా మారుతుందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో అవినీతికి పాల్పడ్డారని, అందుకే తమ ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ కుటుంబానికి అవినీతి మాదిరిగా కనిపిస్తోందని విమర్శించారు.

## మంతపురి గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికే సాధ్యం

టి పి సి సి కార్యదర్శి శ్రీనివాస్....





**ఆలేరు డిసెంబర్ 4. (అఖండభూమి న్యూస్):** గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పసుల సతీష్ రెడ్డికి గ్రామ ప్రజలు ఓట్లు వేసి, ఆశీర్వదించాలని టి పి సి సి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ ఓటర్లను అభ్యర్థించారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మంతపురి గ్రామంలో ఆయన పసుల సతీష్ రెడ్డికి మద్దతుగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి, సతీష్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య గ్రామాన్ని దత్తత తీసుకొని, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నారని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలలో గ్రామం ముందంజలో ఉందన్న విషయాన్ని గుర్తు చేశారు. గ్రామం మరిన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు సతీష్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బరిలో దిగిన అభ్యర్థులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## మొండో నీ రాయి తండ ప్రజల ఆశీస్సులకై ఆరాటం.అంగోత్ నరేష్ నాయక్

గౌను గుర్తుకు ఓటు వేసి గెలిపించగలరులి 01 వార్డ్ మెంబర్ పోటీలో యువ నాయకుడు అంగోత్ నరేష్ నాయక్




**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** మొ%శీ%డోని రాయి తాండకు ఎన్నో రకాల ప్రజల సేవలు చేసి ప్రజల మధ్య ఉండి ఇప్పుడు అధికారంతో మరోసారి ప్రజల ఆశీస్సులకై ఆరాటపడుతున్నాడు యువ నాయకుడు,సేవకుడు అంగోత్ నరేష్ నాయక్...రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరుక్ నగర్ మండలం మొ%శీ%డోని రాయి తండాకు చెందిన అంగోత్ నరేష్ .తొలిసారి 01 వార్డు మెంబర్ గా నామినేషన వేసిన ఆదరించాలని కోరుతున్నారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ,,,ఎన్నికలో గౌను గుర్తు రావడం జరిగిందని,ప్రజలంతా గౌను గుర్తుకు ఓటు వేసి గెలిపించగలరని కోరుతున్నారు.గతంలో ఎన్నో సేవలు చేశానని, ఈసారి నాపై అభిమానంతో ఆదరించి ఓటు వేస్తే మొ%శీ%డోని రాయి తాండ గ్రామ అభివృద్ధి కోసం మరిన్ని సేవలు చేసి మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అంగోత్ నరేష్ నాయక్ అన్నారు.ప్రజలు నమ్మకంతో ఓటు వేస్తారని ఆశిస్తూన్నామన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న బిక్షమయ్య....



**భూదాన్ పోచంపల్లి డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి తాజా మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి మాతృమూర్తి లక్ష్మమ్మ దశదినకర్మ గురువారం నాడు మండలంలోని పేద గూడెం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డిలు హాజరై లక్ష్మమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కాందాటి భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి పోచంపల్లి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, తాజా మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, భూధాన్ పోచంపల్లి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ లింగస్వామి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కుతాటి సురేష్, నోముల ఉపేందర్ రెడ్డి, మోతే మనోహర్, లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## గుజ్జవాని కుంట తండా సర్పంచ్ గా గుగులోత్ దూప్ సింగ్ నాయక్ ఏకగ్రీవ ఎన్నిక.....

నూతన సర్పంచును శాలువాలతో సన్మానించిన ఎరుకల...



**తుర్కపల్లి డిసెంబర్ 4. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం లోని గుజ్జవానికుంట తండా సర్పంచ్ గా జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గుగులోత్ దూప్ సింగ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి హర్షిస్తూ, మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్ గురువారం నాడు ధూప్ సింగ్ నాయక్ ను శాలువాలతో సన్మానించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంటి మల్లేష్ యాదవ్, కోడారి పరమేష్, ద్యానబోయిన వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

## అంబేద్కర్ ఆశయాల స్పూర్తిగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తాను

ప్రజలకు హామీ ఇచ్చిన సర్పంచ్ అభ్యర్థి....



**ఆలేరు డిసెంబర్ 4. (అఖండభూమి న్యూస్):** భారతదేశానికి రాజ్యాంగం అందించిన డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జనగాం సుధా శ్రీపాల్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో బరిలోకి దిగింది. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ స్మారక విగ్రహానికి పార్టీ నాయకులు, మద్దతు దారులతో ఆమె పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ, ఎలాంటి రాజకీయాలకు తావు ఇవ్వకుండా ప్రజల మధ్యలో నిరంతరం ఉంటూ, గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి, అవకాశం కల్పిస్తే గ్రామంలోని మౌలిక సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మంత్రుల సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, గాజుల దశరథ, తాజా మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా మూడోసారి చందు నాయక్ పోటీ



**సారపాక,డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల రాజకీయం ఆసక్తికరంగా మారింది చేసిన అభివృద్ధి బలమని ప్రజల ఆశీస్సులే తన అండ అని నమ్ముతూ మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్ ముచ్చటగా మూడోసారి ఎన్నికల బరిలో ఇల్లు ఇచ్చారు ఏ రాజకీయ పార్టీ అండ లేకుండా కేవలం స్థానికత గతంలో చేసిన సేవా కార్యక్రమాలనే నమ్ముకుని ఆయన మరోసారి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. గతంలో సుమారు 20 ఏళ్లపాటు సర్పంచిగా ఏకధాటిగా సేవలందించి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న తన తండ్రి ధరావత్ రాజు వారసత్వాన్ని చందు నాయక్ కొనసాగిస్తున్నారు. రెండు పర్యాయాలు సర్పంచిగా పనిచేసిన చందు నాయక్ భారీ మెజారిటీతో విజయాలు సాధించి తన సత్తా చాటారు ఇప్పుడు అదే నమ్మకంతో మూడోసారి ప్రజాక్షేత్రంలోకి అడుగు పెట్టారు. రాబోయే ఎన్నికల కోసం చందు నాయక్ ఎనిమిది అంశాలతో కూడిన తన అభివృద్ధి అజెండాను విడుదల చేశారు. గెలిచిన వెంటనే ఈ క్రింది పనులను చేపడతానని హామీ ఇస్తున్నారు. పెండింగ్ లో ఉన్న సిసి రోడ్ల నిర్మాణం డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ మరియు నూతన వీధి దీపాల ఏర్పాటు,పాత బోర్లకు మరమ్మత్తులు అవసరమైన చోట కొత్త బోర్లు వాటర్ ట్యాంకుల నెలవారి శుభ్రత,స్థానిక నిరుద్యోగ యువతకు వారి విద్యార్హతల ఆధారంగా ఐటిసి లో ఉద్యోగ అవకాశాల కోసం కృషి,పేద మధ్యతరగతి ప్రజలకు హౌసింగ్ సమస్యల పరిష్కారం,వృద్ధులు వికలాంగులకు ప్రత్యేక సహాయ సహకారాలు అందించడం వారానికి ఒకసారి స్పెషల్ డ్రైవ్ ద్వారా గ్రామ శుభ్రత చెత్త సేకరణ, క్రమం తప్పకుండా పాగింగ్,దోమల నియంత్రణ ఉచిత ఆరోగ్య శిబిరాలు,పాఠశాల అభివృద్ధి మహిళలకు స్వయం ఉపాధి దిశగా ప్రోత్సాహం.

**- ఆదర్శ గ్రామమే నా లక్ష్యం:చందు నాయక్**

ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ మా నాన్నగారి సేవా స్పూర్తి నన్ను నడిపిస్తుందని పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉన్నానని సారపాకను జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అని,ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయనని,ఈసారి కూడా సారపాక ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరుతున్నారు.

# ముసాయిదా విత్తన బిల్లు 2025 రైతులలో విస్తృత ప్రచారం, అవగాహన కల్పించాలి

నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించే విధంగా నూతన విత్తన చట్టం రూపొందించాలి....

సిపిఎం డిమాండ్....



**మోత్కూరు డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** నాణ్యతలేని నకిలీ విత్తనాలతో దిగుబడులు తగ్గి నష్టపోయిన రైతులకు విత్తన కంపెనీలు, ప్రభుత్వమే పరిహారం చెల్లించేలా నూతన విత్తన చట్టం రూపొందించి, అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు డిమాండ్ చేశారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ముసాయిదా విత్తన బిల్లు 2025 రైతులలో విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. విత్తన నాణ్యతలో లోపం, నకిలీ విత్తనాలతో పంట దిగుబడి లేకపోవడం వల్ల రైతులకు నష్టం జరిగినప్పుడు, పరిహారం పొందే అవకాశం సరళీతనంగా ఉండాలని అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ముసాయిదాల్లో 1916 చట్టం ద్వారా కోర్టుల ద్వారా పరిహారం పొందాలంటే సంవత్సరాల తరబడి రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొనేదని గుర్తు చేశారు. నూతన చట్టంలో విత్తన పరిహారానికి కమిటీ వేసి, తక్కువ సమయంలో రైతులకు నష్టపరిహారం అందే విధంగా నిబంధనలను రూపొందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలతో రైతులకు నష్టం జరిగితే ప్రభుత్వాలు, కంపెనీలే పరిహారం అందించేందుకు నూతన చట్టం రూపొందించాల్సిన ఆవశ్యకతను వివరించారు. డిస్ట్రిబ్యూటర్స్, లీలలను బాధ్యులను చేయడం సమంజసం కాదని అన్నారు. ప్రభుత్వ అనుమతి పొందకుండా కంపెనీలు రైతులకు విత్తనాలు విక్రయిస్తే, సరఫరా చేస్తే, కఠిన చర్యలు తీసుకునే విధంగా నూతన నిబంధనలు ఉండాలని అన్నారు. ప్రభుత్వ అనుమతి పొందని కంపెనీల విత్తనాలను డీలర్లు సరఫరా చేస్తే లైసెన్సులను రద్దు తో పాటు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయం రాష్ట్ర పరిధిలో ఉన్న అంశం కాబట్టి విత్తన నియంత్రణ సరఫరా బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉండాలని అన్నారు. 2025 విత్తనముసాయిదా బిల్లు పై రైతులకు అవగాహన కల్పించి, నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు పరిహారం వెంటనే అందంగా చట్టం రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎండి వజీర్, మండల నాయకులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి గంగయ్య, వెండి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు....

# గ్రామపంచాయతీ ఎన్నికల ద్వారా ప్రజా ప్రభుత్వానికి ఆశీర్వాదం అందించి, ప్రతిపక్షాలకు తగిన బుద్ధి చెప్పాలి





ప్రజలను కోరిన ప్రభుత్వ విప్ బీర్ల....




**బొమ్మలరామారం డిసెంబర్ 4. (అఖండభూమి న్యూస్):** ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్, మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను సర్పంచుగా, వార్డు సభ్యులను గెలిపించి, గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలు సహకరించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వానికి ఆశీర్వచనం అందించి, ప్రతిపక్షాలకు తగిన బుద్ధి చెప్పాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ప్రజలను కోరారు. గురువారం నాడు గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బొమ్మలరమారాం మండలంలోని మేడిపల్లి, మైలారం, నాగినేనిపల్లి, తిరుమలగిరి, మైసిరెడ్డి పల్లి, హాజీపూర్, పెద్దపర్వతపూర్, తూముకుంట, రంగాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపును కోరుతు విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గుర్తులపై ఓటు వేసి గ్రామ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ, వారిని కోటీశ్వరులుగా చేసేందుకు వడ్డీ లేని రుణాలను అందిస్తుందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే వంట గ్యాస్, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, పేదలకు సొంతింటి కల నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల లాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, రాజకీయాలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా అందించడాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క ఆహార భద్రత కార్డులను సైతం ప్రజలకు అందించకుండా, అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజలను దూరం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ, వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ప్రస్తావించారు. సర్పంచ్ ఎన్నికల్లో జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్, మిత్రపక్షాల అభ్యర్థులను గెలిపించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించాలని ఈ సందర్భంగా ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బరిలో దిగిన అభ్యర్థులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలిగించే విధానాలను రద్దు చేయాలి

పార్లమెంటులో భువనగిరి ఎంపీ చామల డిమాండ్....



**ఆలేరు డిసెంబర్ 4. (అఖండభూమి న్యూస్):** ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలిగించే విధంగా ఉన్న నిబంధనలను వెంటనే రద్దు చేయాలని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నాడు పార్లమెంటు శీతాకాల సమావేశాలలో భాగంగా ఆయన ఎస్టిఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్, టీఎస్ యుటిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్యలు అందించిన వినతి పత్రం ఆధారంగా ఉపాధ్యాయుల సమస్యలపై ప్రస్తావించారు. 2010 ఆగస్టు 23 ముందు నియమితులైన ఉపాధ్యాయులకు అకస్మాత్తుగా టెట్ పరీక్షలు తప్పనిసరి చేయడం వలన లక్షలాది మంది ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఈ సందర్భంగా ఆయన సభా దృష్టికి తీసుకువచ్చారు. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సందర్భాలలో స్పష్టం చేసినప్పటికీ, ఆ తేదీకి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ వర్తించదని చెప్పడం వలన చాలామంది ఉపాధ్యాయులు ఈ పరీక్షకు హాజరు కాలేదని గుర్తు చేశారు. ఇప్పుడు వారికి రెండు సంవత్సరాల్లోపు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి చేయడం పూర్తిగా అన్యాయం అని ఆరోపించారు. ఈ విధానం వలన వారి ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వేలాదిమంది సీనియర్ ఉపాధ్యాయుల భవిష్యత్తు ఈ నిర్ణయం ద్వారా సంక్షోభంలో పడుతుందని ఆయన సభా దృష్టికి తీసుకువచ్చారు. కేంద్ర ప్రభుత్వం నియమితులైన ఉపాధ్యాయుల హక్కులను రక్షించడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్టీఈ యాక్ట్ 2009, ఎన్ సి టి ఈ ఆక్ట్ 1993 లలో తగిన సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం సదుద్దేశంతో స్పందించి, న్యాయం చేయాలని కోరారు....

## హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు వారి సహకారంతో శుక్రవారం రోజున రక్తదాన శిబిరం

రక్తదానానికి యువకులు ముందుకు రావాలి..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 02 గంటల వరకు హెచ్ డి ఎఫ్ సి బ్యాంకులో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరంలో పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొనాలని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సామాజిక బాధ్యత భాగంగా హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు వారు రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగానే ఈ సంవత్సరం కూడా హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని,రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేయడం జరుగుతుందని అన్నారు.రక్తదానం చేయాలనుకున్న వారు వారి యొక్క వివరాలను 9492874006 నంబర్ కి తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో బ్యాంకు క్లస్టర్ హెడ్ రూపేష్,కామారెడ్డి బ్రాంచ్ మేనేజర్ నరేష్ గౌడ్,సామల ప్రకాష్ పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతిక పరిణామాలతో పుతిన్ కారు



**హైదరాబాదు డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** రష్యా అధ్యక్షులు వ్లాదిమీర్ పుతీన్ భారతదేశ పర్యటనకు రానున్న సందర్భంగా ఆయన ప్రత్యేక వాహనాన్ని రష్యా నుంచి నేరుగా ప్రత్యేక కార్గో విమానంలో ఢిల్లీకి చేరవేయాలని రహస్య అధికార వర్గాలు నిర్ణయించాయి. ఆయన కారు అరెస్ట్ లిమోసిన్ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వార్తల్లోకి ఎక్కింది. ఈ వాహనం రసాయన దాడులు, ఆవిరి దాడులు, పేలుళ్ల నుండి అందులో ప్రయాణిస్తున్న వారిని రక్షిస్తుంది. ఒకవేళ ఈ వాహనం నీటిలో పడిన మునిగిపోకుండా గాలి రద్దు వ్యవస్థతో నీటిలో తేలియాడుతుందని అధికారులు చెప్పాయి. పుతిన్ ను అనుసరించే వాహనాల కాన్వాయ్ లో సెనేట్ కీలక వ్యవస్థ పోషిస్తుంది. రష్యా ఆధునిక టెక్నాలజీకి ఈ కారు చిహ్నంగా నిలుస్తుంది....

# బొర్రాలో జోరుగా రంగురాళ్ల తవ్వకాలు

**అల్లూరి జిల్లా అనంతగిరి మండలం డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలంలో బొర్రా పంచాయతీ బొర్రా రైల్వే స్టేషన్ సమీపంలో పగలు రాత్రి తేడా లేకుండా అక్రమంగా రంగురాలు తవ్వ కలు చేపడుతున్నారు, ఇది ఇలా ఉండగా రైల్వే ఆర్పిఎఫ్ పోలీస్ శాఖ, మండల పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, అధికారులు, చూసి చూడనట్టు వ్యవహరించడం వాళ్ళ అక్రమంగా రంగురాళ్లు తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి, రంగురాళ్ల వ్యాపారాల వారి నుండి ఉన్నత అధికారులు ముడుపులు తీసుకుని రంగురాళ్ల వ్యాపారుల పై చర్యలు చేపట్టకపోవడంతో అక్రమంగా రంగురాళ్ల వ్యాపారం కొనసాగుతుంది, అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం వాళ్ళ వ్యాపారులు ఆడింది ఆట పాడింది పాటగా మారింది, కాబట్టి స్థానిక గిరినుల నుండి అక్రమ రంగురాళ్ల తవ్వకాల వ్యాపారులు అడ్డు అదుపు లేకుండా రంగురాళ్ల తవ్వకల జోరుగా కొనసాగుతున్నాయనిబయట గుసగుసలు వినిపిస్తున్నాయి, కొంతమంది మైదాన ప్రాంతం నుండి వ్యాపారులు వచ్చి స్థానిక గిరిజన నేత్రులతో వ్యాపారులతో కలిసి కుమ్మకై రంగురాళ్లు తవ్వకాల ప్రదేశంలో స్థానిక గిరిజనులతో మమేకమై డబ్బులు ఆశ చూపించి రాత్రి వేళల్లో అక్రమంగా రంగురాళ్లు తవ్వకాలు చేపట్టే ఇష్ట రాజ్యాంగ వ్యాపారం కొనసాగిస్తున్నారు, బొర్రా పంచాయతీ పరిధిలో పెద్దూరు,బైసోయిగూడ, నిన్న మామిడి, జీరుగడ్డ, డెక్కాపురం, గ్రామాల స్థానికలతో కొంతమందిని గ్రూపులుగా తయారు చేసుకుని రాత్రి సమయాలలో అక్రమంగా రంగురాళ్లు తవ్వించి స్థానిక



గిరిజన నేత్రుల వ్యాపారులు మైదాన ప్రాంత వ్యాపారులు కలిసి అమాయక గిరిజనులకు ఆశ చూపించి రాత్రి వెళ్లలో రెండు



గంటలకు కూలిగా 1000,2000, రూపాయలు ఇచ్చి ఇష్ట రాజ్యాంగ వ్యవరించి అక్రమంగా రంగురాళ్లు తవ్వించి రంగురాళ్ల వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు, ఇప్పటికైనా రైల్వే ఆర్పిఎఫ్ అధికారులు, అనంతగిరి మండల రెవెన్యూ శాఖ గాని పోలీస్ శాఖ గాని ఫారెస్ట్ అధికారులు గానీ అక్రమ రంగురాళ్ల తవ్వకాల వ్యాపారులపై ప్రభుత్వ శాఖ పరమైన కఠిన చర్యలు చేపట్టాలని స్థానిక గిరిజనులు అక్రమ రంగురాళ్ల వ్యాపారాలపై భరతం పట్టాలని బొర్రా పంచాయతీ గ్రామ ప్రజలు సంబంధిత ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు

# గిరిజనుల ఓటుతో గెలిచిన నాయకులే గిరిజనులను విస్మరించారా?



పదవుల పంపకంలో అన్యాయం.. దేవీపట్నం మండలంలో గిరిజనుల ఆగ్రహం

**రంపచోదవరంనియోజకవర్గం, డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోదవరం మండలం ఎస్టీ నియోజకవర్గంగా పేరుకే పరిమితమైపోయిందని, వాస్తవంగా గిరిజనులకు రాజకీయంగా ఎలాంటి న్యాయం జరగడం లేదని దేవీపట్నం మండలం ఇందుకూరు పంచాయతీ పరిధిలోని లోతుపాలెం, చాపరాలపల్లి గ్రామాలకు చెందిన గిరిజన కుటుంబాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాయి. తాము ఎవరి వ్యక్తిగత వ్యవహారాలపై ఆరోపణలు చేయడం లేదని, అయితే పార్టీ చేస్తున్న తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నమే కొందరు నాయకులు చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదనగా మాట్లాడారు. "నీతులు చెప్పే నాయకులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనంతబాబు కాళ్లు కడగలేదా?" అంటూ ప్రశ్నించారు. రంపచోదవరం నియోజకవర్గంలో సుమారు 70 శాతం పైగా గిరిజన ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ, గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి పదవులలో గిరిజనులకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వడం లేదని వారు ఆరోపించారు. పాలకులకు అనుకూలంగా వ్యవహరించే కొందరు మధ్యవర్తులకే అన్ని పదవులు కట్టబెట్టారని విమర్శించారు. "ఎస్టీ నియోజకవర్గంలో కేవలం 30 శాతం ఉన్న నాన్-ట్రైబల్స్ ఒక్కొక్కడికి రెండు, మూడు పదవులు ఇవ్వడం ఎంతవరకు న్యాయం? మేము గిరిజన కుటుంబాల్లో పుట్టి ఎవరినీ మోసం చేయలేదు. కానీ కొందరు మాత్రం గిరిజనులను అడ్డం పెట్టుకుని బినామీ పేర్లతో లబ్ది పొందుతున్నది నిజం కాదా?" అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇంత జరుగుతున్నప్పటికీ రాజకీయ పరిశీలకులు గానీ, ఎమ్మెల్యే గానీ ఇప్పటివరకు స్పందించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం తమ పంచాయతీ సమస్య మాత్రమే కాదని, దేవీపట్నం మండల రాజకీయ వ్యవస్థ మొత్తం దిశ తప్పిందని, నియోజకవర్గ స్థాయిలో చెప్పడం కూడా శూన్యంలో కలిసిపోతోందని వాపోయారు. ఈ అన్యాయాలపై రెండు, మూడు రోజుల్లో మంగళగిరి పార్టీ కార్యాలయంలో అధికారికంగా ఫిర్యాదు చేస్తామని ఉప సర్పంచ్ చవలం రామకృష్ణ దొర, పీసా చట్టం అధ్యక్షుడు అడ్డపల్లి సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షుడు అడ్డపల్లి రామకృష్ణ, బూత్ కమిటీ అధ్యక్షుడు తుర్రం భీమన్న దొర, సీనియర్ నాయకుడు వానపల్లి సత్యనారాయణ,పరదా రాజన్న దొర, కుంజం బాపన్న దొర, తుర్రం నాగేశ్వరరావు, చోదే బాలు దొర తదితరులు తెలియజేశారు.

## సైతం లెక్కచేయకుండా పాదయాత్ర ఉద్యమంలో పాల్గొని ముందుండి పనిచేశారని చెప్పారు




**డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** వ్యవసాయ కూలీలకు కూలి రేటులు పెరగాలని జరిగిన ఉద్యమాల్లో సైతం ఆయన పాత్రను విడదీయలేని తెలిపారు. ప్రధానంగా బోనగిరి పట్టణంలోని అసంఘటిత కార్మికులైన హమాలీ, షామిల్, పవర్ లూమ్స్, బీడీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, వారికి చట్టబద్ధత హక్కులు పొందేందుకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని జరిగిన అనేక ఉద్యమాలలో ఆయన కార్మిక వర్గాన్ని కదిలించి, ఉద్యమంలో ముందుండి పనిచేసే ఎందరికో ఆదర్శప్రాయంగా ఉన్నారని కొనియాడారు. భువనగిరిలో జరిగిన ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభల జయప్రదం చేయడంలో ఆయన పాత్ర చరిత్రలో నిలుస్తుందని అన్నారు. డివిజన్ పార్టీ నూతన కార్యాలయం నిర్మాణంలో వెంటారెడ్డి గొప్ప పాత్రను పోషించారని తెలిపారు. బొమ్మాయిపల్లి లో పార్టీ నిర్మాణం చేయడంలో, అభిమానులు నిర్మించడంలో, పార్టీ అభివృద్ధి కోసం యువతను సమీకరించి, నిరంతరం వెన్నుదన్నుగా నిలిచి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప ప్రజా నాయకులు అని వివరించారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం ప్రజా పోరాటాలకు, కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. పెంటా రెడ్డి ఆశయా సాధన కోసం సిపిఎం పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు...

# చౌలపల్లి ఎల్లంపల్లి మొగిలిగిద్ద కిషన్ నగర్ అన్ని గ్రామాలలో పోలీసు కవతు ఎన్నికల సమయంలో

భయభ్రాంతులకు గురికావద్దు - సిఐ విజయ్ కుమార్

ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు వద్దు





**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** ప్రజాస్వామ్య దేశంలో పౌరులు పేద ధనిక కులం మత విభేదాలు లేకుండా సమానంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సందర్భంగా ప్రజలు తమ ఓటును వినియోగించుకునే సమయంలో ఇలాంటి భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదు గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలంలోని మొగలిగిద్ద, ఎల్లంపల్లి చౌలపల్లి, కిషన్ నగర్ గ్రామాలలో ఏసిపి ఎస్. లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో షాద్ నగర్ పట్టణ సిఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 60 మంది పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామంలో అట్టహాసంగా పోలీసు కవాతు నిర్వహించారు. ఇటీవల కంసాన్పల్లి గ్రామంలో ఓ యువకుడు ఎన్నికల సందర్భంగా జరిగిన ఘటనను ప్రజల ముందు ప్రస్తావించారు. ఏదైనా భయభ్రాంతులకు గురిచేసిన మభ్యపెట్టిన నిర్భయంగా పోలీసు శాఖను సంప్రదించాలని పోలీసులు రక్షణ కల్పిస్తారని తెలిపారు. శాంతి పద్ధతులకు విభాగం కల్పించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పట్టణ సీఐ విజయకుమార్ తెలిపారు. ముఖ్యంగా వాట్సాప్ గ్రూపులో ఎన్నికల సందర్భంగా ప్రత్యర్థుల మధ్య రెచ్చగొట్టే పోస్టులు పెట్టుకుంటున్నారని అలా చేస్తే తప్పకుండా కేసులు చేస్తామని ఆ తర్వాత పోలీస్ స్టేషన్ కోట్ల చుట్టు తిరగాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ విజయకుమార్ తదితర పోలీసు అధికారులు సిబ్బంది హాజరయ్యారు..

# గ్రామ అభివృద్ధి కోసం అవకాశం ఇవ్వండి.....

ఇంటింటికి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ బలపరిచిన అనిల్....








**ఆలేరు డిసెంబర్ 4. (అఖండభూమి న్యూస్):** గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న తనకు ప్రస్తుత సర్పంచ్ ఎన్నికలో మీ బిడ్డగా ఆశీర్వదించి, సర్పంచుగా అవకాశం కల్పించాలని కోరుతూ గురువారం నాడు ఈ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన జూకంటి అనిల్ ఓటర్లను కలిసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ, వారి కష్టసుఖాలలో భాగస్వామ్యం పంచుకుంటున్న తన సేవలను గుర్తించి గత ఎంపీటీసీ ఎన్నికలో తన భార్యను ఎంపీటీసీ సభ్యురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని గుర్తు చేశారు. ఎంపీటీసీ సభ్యురాలుగా ఎన్నికైన నాటినుండి నేటి వరకు గ్రామ మౌలిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ, ప్రజల ఆశీర్వచనం పొందడం గొప్ప విషయం అని అన్నారు. గ్రామంలో వానరాల ద్వారా నిత్యం ఆలేరు ప్రభుత్వ హాస్పటల్కు ప్రజలు వెళ్లి, వైద్యం తీసుకుంటున్న విషయం తెలుసుకున్న అనంతరం గ్రామంలో తన సొంత డబ్బులతో వానరాలు లేకుండా చేశానని చెప్పారు. ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తినప్పుడు స్వయంగా వాటర్ ఫిల్టర్ ను మరమ్మతులు చేయించి, ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నానని వివరించారు. గ్రామంలోని ప్రజలందరి మధ్య వారి కుమారుడుగా అభిమానం సంపాదించుకొని, అందరికీ అందుబాటులో ఉంటున్న తనకు సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే గ్రామంలోని అన్ని సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# జే కొత్తూరు కనకదుర్గమ్మ అమ్మవారి జాతర మహోత్సవములకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఆహ్వానం

డిసెంబర్ 6వ తేదీ శనివారం రాత్రి జాతర, 7వ తేదీ ఆదివారం ఉదయం నుండి తీర్థం జరుగును.. చైర్మన్ నకిరెడ్డి శివ



**కాకినాడ జిల్లా జగ్గంపేట నవ డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జగ్గంపేట మండలం జే కొత్తూరు గ్రామదేవత కనకదుర్గ అమ్మవారి 40వ జాతర మహోత్సవముల కు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కి ఆహ్వాన పత్రం అందించిన ఆలయ కమిటీ చైర్మన్ నకిరెడ్డి శివ, గ్రామ అఖిలపక్ష నాయకులు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ డిసెంబర్ 6వ తేదీ శనివారం రాత్రి 7 గంటల నుండి అమ్మవారి ఆలయం వద్ద వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జానపద నృత్య ప్రదర్శనలతో కనులు మిరిమిట్లు గొలిపే బాణాసంచా కాల్పుల తో విద్యుత్ దీపాలంకరణతో అతి వైభవంగా అమ్మవారి జాతర జరిపించబడుతుందని ఏడవ తేదీ ఆదివారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అమ్మవారి ఆలయం వద్ద అతి వైభవంగా తీర్థం జరుగునని ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ఆహ్వానించేందుకు వచ్చామని ఈ చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ అమ్మవారికి కానుకలు ముడుపులు మొక్కుబడులు చెల్లించుకుని కనకదుర్గ అమ్మవారి కృపకు పాత్రులవుతారని శివ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు చింతల కన్నారావు, సర్పంచ్ నకిరెడ్డి నాగేశ్వరరావు, ఎంపీటీసీ ఎంపీటీసీ మడగల పెద్దకాపు, కేశిరెడ్డి శ్రీను, గంటా ఫకీర్, బద్ది సురేష్, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు నకిరెడ్డి సూర్యవతి, నరిసే కృష్ణార్జున, అడపా తాతాజీ, అడపా అబ్బాయి, దంటా కామరాజు, చల్ల బాబి తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల అడవి ప్రాంతాలలో పులులు లెక్కింపు

ఎర్రగొండపాలెం రేంజి అధికారి ఏ.ప్రసన్న జ్యోతి



**యర్రగొండపాలెం డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** నల్లమల అడవి ప్రాంతంలో పులులు లెక్కింపు ప్రారంభమైంది. మార్కాపురం డివిజన్ ఎర్రగొండపాలెం రేంజ్ నందు బీట్ అధికారులు వారి బీట్ నందు ట్రయల్ పాత్ మూడు రోజుల పాటు 1,2,3 తేదీలు మాంసాహార జంతువుల గణన అనగా (పెద్దపులి,చిరుతపులి, ఎలుగుబంటి, రేచు కుక్క ), 6 7 8 తేదీలలో శాఖాహార జంతువుల లెక్కింపు మరియు చెట్లు గడ్డి జాతులు ప్లాట్ల సహాయంతో వివరాలు ఎకలాజికల్ యాప్ లో నమోదు చేయవలసి ఉంటుందని. గత మూడు రోజులలో కొలుకుల మరియు టి ఆర్ చెరువు బీట్ ల నందు పెద్దపులుల జాడలు సేకరించామని ఎర్రగొండపాలెం రేంజి అధికారిని ఏ. ప్రసన్న జ్యోతి తెలిపారు.

# ముటుకూరి. మనోహర్ భౌతికకాయానికి నివాళు లుఅర్పించిన ఏఎంసీ చేకూరి. సుబ్బారావు



**యర్రగొండపాలెం డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండల నర్సాపాలెం గ్రామంలో టీడీపీ యువ కార్యకర్త ముటుకూరి మనోహర్ ఆకస్మిక మృతి విషయం తెలుసుకొని వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులుఅర్పించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు వారి కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటామని ధైర్యం నింపారు.

# మద్దూరు సుబ్బారెడ్డి 113వ జయంతి ఘనంగా నిర్వహణ

బ్రాహ్మణకొట్కూరులో పాఠశాల 64వ వార్షికోత్సవ వేడుకలు..



**నందికొట్కూరు డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం బ్రాహ్మణకొట్కూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ ఎంపీ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మద్దూరు సుబ్బారెడ్డి 113వ జయంతి కార్యక్రమాన్ని అదేరోజు పాఠశాల 64వ వార్షికోత్సవంతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కీ.శే. మద్దూరు సుబ్బారెడ్డి, ఎంతో నిజాయితీగల నాయకుడిగా, ప్రజాసేవను చిత్తశుద్ధితో చేసిన మహానుభావుడిగా గుర్తింపు పొందారని అన్నారు. నిరుపేద కుటుంబాలకు ఆయన ఎన్నో ఆర్థిక సహాయాలు అందించి, అనేక కుటుంబాలను అభివృద్ధి మార్గంలో నడిపించారని గుర్తుచేశారు. రాజకీయంగా, ఉద్యోగ పరంగా ప్రజలకు విలువైన సేవలందించారని ప్రశంసించారు. నియోజకవర్గంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా హాస్పిటల్స్, స్కూల్స్, పంచాయతీ కార్యాలయాలు, రహదారుల అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజయానికి అంగవైకల్యం అడ్డు కాదు

నిరూపించిన భారత బ్లైండ్ ఉమెన్ క్రికెటర్ "కరుణ కుమారి"

పాండు కరాటే అకాడమీ చీఫ్ ఇన్ స్ట్రక్టర్ ఎగ్జామినర్ "బాకూరు పాండురాజు "



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** విజయానికి అంగవైకల్యం అడ్డు రాదని నిరూపించిన భారత బ్లైండ్ ఉమెన్ క్రికెటర్ కరుణ కుమారి ఎందరికో స్ఫూర్తి దాయకమని పాండు కరాటే అకాడమీ చీఫ్ ఇన్ స్ట్రక్టర్ ఎగ్జామినర్ బాకూరు పాండురాజు తెలిపారు. ఇటీవల జరిగిన ప్రపంచ క్రికెట్ పోటీల్లో అల్లూరి జిల్లా గిరిజన ప్రాంతం లో పుట్టి పెరిగిన కరుణ కుమారి ప్రపంచ కప్పులో ముఖ్యభూమిక పోషించి 42 పరుగులు చేసి భారత గెలుపునకు ముఖ్య భూమిక పోషించిందన్నారు. ప్రపంచ బ్లైండ్ క్రికెట్ లో రాణించిన రాణించిన కరుణ కుమారి, దీపిక కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారిని అభినందిస్తూ కరుణకుమారికి 15 లక్షలు నగదు, ఇల్లు, అలాగే దీపికకు 10 లక్షల నగదుతోపాటు ఇల్లు ఇస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. వీరిని పూర్తిగా తీసుకొని గిరిజన ప్రాంతంలో ఉన్న క్రీడాకారులు మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రపంచ బ్లైండ్ ఉమెన్ క్రికెట్ క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాణించిన గిరిజన ఆణిముత్యాలు ను ప్రోత్సహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు పాండు కరాటే అకాడమీ తరపున తెలియజేస్తున్నామని పాండు అకాడమీ చీఫ్ ఇన్ స్ట్రక్టర్ బాకూరు పాండురాజు తెలిపారు .

# మహోన్నతమైన వ్యక్తి మాజీ సీఎం కొణిజేటి రోశయ్య :రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు.. ఎంపీపీ అత్తులూరి నాగబాబు

ఘనంగాఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య వర్ధంతి వేడుకలు.



**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి వేడుకలు జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు), జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు ముఖ్యఅతిథిలుగా హాజరై కీర్తిశేషులు కొణిజేటిరోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొత్త కొండబాబు మాట్లాడుతూ ఆర్యవైశ్య కులంలో పుట్టి ఉమ్మడిఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఏకైక వ్యక్తి కీర్తిశేషులు రోశయ్య అని, ఆయన గవర్నర్గా కూడా సేవలు అందించారని ఆయన ఏ పదవి చేపడితే ఆ పదవికి ఎంతో వన్నె తెచ్చారని, ఆర్థిక మంత్రిగా 16 సార్లు శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత ఆయనకి దక్కుతుందన్నారు. ఆరు దశాబ్దాలు ప్రజాసేవ అందించారని, మంచి వ్యక్తిత్వం గల మహోన్నతమైన వ్యక్తి అని ఆయన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ మానేపల్లి బంగారాజు, బొండా నూకబాబు, కొత్త శ్రీరామకృష్ణ (రాము), చిత్రపు బాబు, బొండా వీర సత్య,వి. నాగసత్య, బొండాడ జగన్, పాబోలు స్వామి, కంచర్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

# జంపపుట్టు గ్రామస్తులు శ్రమదానంతో రోడ్డు నిర్మాణం

రోడ్డు నిర్మాణం కొరకు నిధులు విడుదల చేయాలి...



**అల్లూరి జిల్లా అనంతగిరి డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** మండలంలో కివర్ల పంచాయతీ జంపపుటు గ్రామస్తులు రోడ్డు పనులు సొంతంగా శ్రమదానంతో నిర్వహించడం జరుగుతుంది,ఓట్లు పటానికి నాయకులు వస్తున్నారు తప్ప సమస్యలు విన్నవిస్తే పట్టించుకోవడంలేదని జంపపుట్టు గ్రామస్తులు విమర్శిస్తున్నారు, అనంతగిరి మండలంలో జంపాపుటు గ్రామానికి రోడ్డు లేక గర్భిణీల స్త్రీలను తొలిముతలతో ఆసుపత్రికి తీసుకుని వెళ్లాల్సిన పరిస్థితి అలాగే అధికారులకు ప్రజా ప్రతినిధులకు పలుమార్లు దరఖాస్తులు వినతి పత్రాలు అందజేసినప్పటికీ మా సమస్యలపై ఎవ్వరు పట్టించుకోకపోవడంతో మా గ్రామస్తులు ఏకమై శ్రమదానంతో రోడ్డు నిర్మాణ పనులు వేసుకుంటున్నారు ఇప్పటికైనా అల్లూరి జిల్లా సంబంధిత ఉన్నతాధికారులు ఎంపీ ఎమ్మెల్యేలు చొరవ తీసుకుని జంపపుట్టు గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు,

# ఘనంగా వైసీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి బదిరెడ్డి గోవింద్ జన్మదిన వేడుకలు

హాజరై శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు

ఆశీస్సులు అందించిన పీఏసీ సభ్యులు ముద్రగడ పద్మనాభం



**ఏలేశ్వరం, డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయతీ మూడో వార్డు కౌన్సిలర్,యువ నాయకులు బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు,గోవింద్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరిబాబు హాజరై ఘన సన్మానం చేసి,వైసీపీ శ్రేణులతో కలిసి ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన కేకుని కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు,నాయకులు,మండల నాయకులు గోవింద్ కి కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా బదిరెడ్డి గోవింద్ కిర్లంపూడిలో పీఏసీ సభ్యులు ముద్రగడ పద్మనాభం నివాసానికి వెళ్లి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా నాయకుడు బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని,ఇటువంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తన జన్మదినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి గోవింద్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోనాయకులు గొల్లపల్లి కాశీ విశ్వనాధ్,పెంటకోట నాగబాబు,శిడగం వెంకటేశ్వరావు,జువ్విన వీర్రాజు,సామంతుల సూర్య కుమార్,కోరాడ ప్రసాద్,పైల విజయ్,బదిరెడ్డి వెంకన్నబాబు,దేగల చంద్రమౌళి,పేకల జాన్,గొడుగు నాగేంద్ర,వాడపల్లి శ్రీను,లోగిసు శేఖర్,సిరిపురపు రాజేష్,బీశెట్టి రాజా,దత్తి రాజా,బంటుపల్లి శ్రవణ్,రాచర్ల రమేష్,సామంతుల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కొణిజేటి రోశయ్య 4 వర్ధంతి



**యర్రగొండపాలెం డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ శ్రీ కొణిజేటి రోశయ్య గారి 4 వర్ధంతి సందర్భంగా గురువారం రోజు ఎర్రగొండపాలెం లోని మెయిన్ రోడ్డు లో గల పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం,పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు , ఆర్యవైశ్యులు హాజరు అయి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గోకవరంలో ఘనంగా డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలు





**గోకవరం,డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం లో భారత దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతిని గోకవరం మండలంలోని తంటికొండ రోడ్డులో ఉన్న సీఎండీ కార్యాలయం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. దేశానికి విశేష సేవలు అందించిన మహానుభావుడి జ్ఞాపకార్థం ఆయన చిత్రపటానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నేత కంబాల శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ భారతదేశానికి తొలి రాష్ట్రపతి మాత్రమే కాకుండా, స్వాతంత్ర్య సమరయోధుడు, న్యాయవాది, పాత్రికేయుడు, పండితుడు అన్న విషయాన్ని గుర్తు చేశారు. స్వతంత్ర భారత నిర్మాణంలో ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. సమాజం కోసం త్యాగం చేసి జీవించిన మహానీయుల ఆశయాలను యువత పుణికిపుచ్చుకోవాలని, వారి అడుగుజాడల్లో నడుస్తూ దేశ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, నాగ రమేష్, వీరాంజలి, పసల గణేష్, దేశాల నరేష్, కర్రి మణికంఠ, దోసపాటి సుబ్బారావు, తాడికొండ సురేష్, మండే గౌతమ్, తుమ్మల బుజ్జి, నెల్లి శ్రీను, ధార శ్రీను, మంగరౌత్ పద్దరాజు, నందూరి దుర్గారావు, సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జయంతి సందర్భంగా దేశభక్తి, సేవాభావం ప్రతిఫలించేలా సభ మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

## వైసిపి ఆధ్వర్యంలో కొనిజేటి రోశయ్య 4వవర్ధంతి




**యర్రగొండపాలెం డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండ పాలెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన యర్రగొండపాలెం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏకుల. ముసలారెడ్డి, పట్టణ అధ్యక్షులు కందూరి కాశీ విశ్వనాథ్, ఎంపీపీ కిరణ్ గౌడ్, ఎంపీటీసీ విజయభాస్కర్, కందూరి గురు ప్రసాద్, మూడమంచు బాల గురవయ్య, సర్పంచ్ అరుణబాయి యక్కలి రాంబాబు, కృష్ణారావు, సూర్య వెంకట స్వామి, ఎంఆర్ఎఫ్ శీను, వెంకటరెడ్డి, జక్కా సుబ్బారావు, జోగి పర్తి సంతోష్, గుర్రం కృష్ణ, తడికి మల్ల. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఏపీ రైతు సంఘం ప్రకాశం జిల్లా కమిటీ సమావేశం




**త్రిపురాంతకం డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** డిసెంబర్ 5వ తేదీన ఏపీ రైతు సంఘం ప్రకాశం జిల్లా కమిటీ సమావేశం మార్కాపురంలోని పూలసుబ్బయ్య భవన్ లో జరుగుతుందని ఏపీ రైతు సంఘం జిల్లానాయకులు దేవ%శీ% ఢ్ల శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో తెలియజేశారు ఈ సమావేశంలో రైతాంగ సమస్యలను చర్చించడం జరుగుతుందినీ ,ప్రకృతి వైపరీత్యాలు వలన, తుఫాను వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని ,రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని పత్తి పంటకు కింటాకు 12 వేల రూపాయలు మద్దతు ధర చెల్లించాలని, తదితర విషయాలనుచర్చించడం జరుగుతుందని ఈ సమావేశానికి ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి. హనుమారెడ్డిముఖ్య అతిథి గా హాజరవుతున్నారని శ్రీనివాస్ మరియు ఎర్రగొండపాలెం నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి బాణాల రామాయణం తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దాసరి మల్లికార్జున పట్టణ ఎన్ ఎస్ పిశాఖ కార్యదర్శి సి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న మురళిరాజు




**ప్రత్తిపాడు డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో పంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు కాపారపు నాగరత్నం ఇటీవల కాలంలో ఆరోగ్యం బాలేని కారణంగా ఆపరేషన్ చేయించుకున్నారు నాగరత్నం ని పలకరించి ఆరోగ్యం వివరాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈకార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి బొల్లు నాగేశ్వరరావు కాపారపు బుజ్జి జడ్డ శ్రీను వంద్రపు నాగరాజు కాపారపు చిన్నబాబు కాపారపు రాజు దూలపల్లి బాజ్జి కళ్యాణ్ వైఎస్ఆర్సిపి నాయకులు,ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## ఏం మల్లవరం జూనియర్ కళాశాలలో భూసారా పరీక్ష పత్రం అంశాలపై అవగాహన కార్యక్రమం





**రౌతులపూడి డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** ఏ మల్లవరం పరిధిలో ఉన్న ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ అండ్ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు భూసార పరీక్షలపై వ్యవసాయ శాఖ మరియు ఆత్మ వారు సౌజన్యంతో భూసార పరీక్షల ఆవశ్యకత మరియు ప్రాధాన్యత మట్టి నమూనాలు సహకరించే విధానం తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు మట్టిలో ఉన్న స్థూల మరియు సూక్ష్మ పోషకాలు గురించి , భూసార పరీక్ష పత్రం అంశాలపై అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ ఈశ్వరరావు, ఎస్ టి ఎల్ ఏవో ఎన్ విజయ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ ఎన్ సాయ , సైన్స్ టీచర్ ఆర్ రాజు ఎన్ బాబురావు వ్యవసాయ సహాయకులు సతీష్ పాల్గొనడం జరిగింది

# గండి పోశమ్మ ఆలయ అభివృద్ధికి నిధుల మంజూరు



**రంపచోడవరంనియోజకవర్గం, డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతంలో ఉన్న స్వయంభూ శ్రీ గండి పోశమ్మ అమ్మవారి ఆలయాన్ని ముంపు బారి నుంచి రక్షించి అభివృద్ధి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో దేవీపట్నం మండల తెలుగు దేశం పార్టీ నాయకులు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలం, గొందూరు గ్రామంలో గల స్వయంభూ మాతృశ్రీ గండి పోశమ్మ అమ్మవారి దేవాలయం పోలవరం ప్రాజెక్టు వల్ల ముంపు ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో, గిరిజనుల మనోభావాలు, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, మత విశ్వాసాలను గౌరవిస్తూ రాష్ట్ర మంత్రివర్గం ప్రత్యేక తీర్మానం చేసి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ద్వారా ఆలయాన్ని ముంపు బారి నుంచి కాపాడి అభివృద్ధి చేసేందుకు మార్గం సుగమమైంది. ఈ చర్య గిరిజన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచే నిర్ణయంగా అభివర్ణిస్తున్నారు. కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన స్వయంభూ గండి పోశమ్మ అమ్మవారి ఆలయాన్ని రక్షించడం ద్వారా తరతరాల విశ్వాసాలు నిలిచిపోతాయని, అమ్మవారి దీవెనలు ప్రజలందరిపై నిలిచేలా ఉంటాయని నాయకులు పేర్కొన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక నిర్ణయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్కు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కు, దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి కు, పర్యాటక%-%సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు, రాష్ట్ర మంత్రివర్గ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు, రాష్ట్ర గిరిజన సంక్షేమ కమిటీ అధ్యక్షురాలు మిరియాల శిరీష దేవి చేసిన కృషిని కూడా కొనియాడారు. ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్టు ప్రధాన ఇంజనీరు నరసింహమూర్తి, దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులు, జలవనరుల శాఖ అధికారులు చేసిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండి పోశమ్మ దేవాలయ ప్రధాన నిర్వాహకుడు గండి వెంకట లక్ష్మీకుమార్, దేవీపట్నం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు గోల చంటిబాబు, ఇందుకూరుపేట సహకార సంఘ అధ్యక్షుడు మాగాపు బాబురావు, మాజీ మండల అధ్యక్షుడు ముంద్రు మధుసూదన్ రావు, కేశవరపు చంద్రకుమార్ (పండు), నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సోదే వెంకన్న దొర, ఉపాధ్యక్షులు, మండల తెలుగు యువత అధ్యక్షుడు జొన్నల శ్రీనివాస్, యూనిట్ ఇంచార్జ్ అడబాల వీరభద్రరావు, సింగరాజు, మేడే బాపన దొర, కొమరం రామకృష్ణ, వీరబాబు, కుటుంబ రెడ్డి, కలుం శ్రీనివాస్ దొరతో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు పంచసూత్రాలు సాగుకు పంచ ప్రాణాలు : మాజీమంత్రి ప్రత్తిపాటి

రైతాంగాన్ని, వ్యవసాయాన్ని ఆదుకున్నానని జగన్ చెప్పడం..

దుక్కి దున్నకుండా విత్తు నాటకుండానే పంటలు పండుతాయన్నట్టుంది

అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే.. తన మాటల్లోని నిజం..

రైతాంగానికి తాను చేసిన ద్రోహం జగన్ కు బోధపడుతుంది



**చిలకలూరిపేట డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** "వ్యవసాయ రంగంపై జగన్ విమర్శలు అర్ధసత్యాలు.. అసత్యాలమయం. నోరు విప్పిన ప్రతిసారి అబద్ధాలు, తాను అపూర్వ సహోదరులమని జగన్ నిరూపిస్తున్నారు. మీడియా సమావేశాల్లో కాకుండా అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే.. ఐదేళ్లలో తాను రైతులకు చేసిన మోసం, ద్రోహం జగన్ కు బోధపడుతుంది. 2019-24 మధ్యకాలంలో రాష్ట్రంలో సాగు సతికిలపడేలా చేసి. రైతుమెడకు ఉరి వేయడమే వైసీపీ ప్రభుత్వం సాధించిన రైతు సంక్షేమం. రైతాంగాన్ని.. వ్యవసాయాన్ని తానే ఆదుకున్నానన్న జగన్ వ్యాఖ్యలు.... దుక్కిదున్నకుండా... విత్తనం వేయకుండానే పంటలు పండు తాయి అన్నంత విడ్డూరంగా ఉన్నాయి. రైతులు గురించి మాట్లాడిన ప్రతిసారి తన హయాంలో రాష్ట్రం జాతీయస్థాయిలో రైతు ఆత్మహత్యల్లో ఎందుకు అగ్రస్థానంలో నిలిచిందన్న దానిపై ఎందుకు మాట్లాడటం లేదో జగనే చెప్పాలి. జగన్ వంచనతో నీరుగారిపోయి.. కష్ట కాలంలో ఉన్న రైతులకు కూటమిప్రభుత్వం అండగా నిలిచింది. అన్నదాతాసుఖీభవ సాయంతో సాగుకు చేయూతనిచ్చింది. 2019-24 మధ్య 10.22 శాతంగా ఉన్న వ్యవసాయ వృద్ధిరేటును .. చంద్రబాబు తన రైతు సంక్షేమ విధానాలతో 15.40 శాతానికి చేర్చారు.

**చంద్రబాబు పంచసూత్రాలు.... సాగుకు పంచ ప్రాణాలు.**

తక్కువ శ్రమ, పెట్టుబడితో ఎక్కువ ప్రయోజనాలు పొందటమే సరికొత్త సేద్యమనే నిజాన్ని రైతులు గ్రహించాలి, ఆ దిశగా వారి ఆలోచనలు కూడా మారాలి. రైతుల్ని రాజులను చేయాలన్న చంద్రబాబు ఆలోచన నిజం కావాలంటే ప్రతిరైతు పంచసూత్రాలపై అవగాహన పెంచుకొని ఆచరణలో పెట్టాలి. అన్ని రంగాలకు ధీటుగా వ్యవసాయం నిలవాలి అన్న గొప్ప ఆకాంక్షతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఐదు నూతన విధానాలను రైతులకు పరిచయం చేశారు. వ్యవసాయాధారిత రాష్ట్రం అస్తిత్వాన్ని కోల్పోకూడదన్న లక్ష్యంతోనే ప్రభుత్వం సాగుపద్ధతుల మార్పుదిశగా రైతాంగాన్ని సమాయత్తం చేస్తోంది. పండించిన పంటను వినూత్న విధానాలతో మార్కెటింగ్ చేసుకోవడంపై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. దళారులు, వ్యాపారుల ప్రమేయం లేని వినియోగదారుల అనుసంధానంతోనే రైతుకు నిజమైన మనుగడ. ప్రభుత్వ ఆలోచనలు, ఆర్థిక ఆసరా, సాంకేతికతతో అద్భుతాలు చేయగలమని ఆంధ్రప్రదేశ్ రైతులు నిరూపించాలి. 2047 నాటికి రాష్ట్ర జీడీపీలో వ్యవసాయరంగమే ప్రధాన వాటాదారు కావాలి. " అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# దేవనకొండలో బీ.సీ బాలుర వసతి గృహా పునః ప్రారంభానికి తక్షణ చర్యలు తీసుకోండి

మండలంలో మోడల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

దేవనకొండ మండల విద్యారంగ సమస్యలపై పత్తికొండ ఆర్డీవోకు వినతిపత్రం అందజేత..



**దేవనకొండ డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రంలో ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని తక్షణమే పునః ప్రారంభించాలని, మండలంలో మోడల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కె. భాస్కర్ పత్తికొండ ఆర్డిఓ ను కోరారు. గురువారం పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ ను కలిసి ఏఐఎస్ఎఫ్ మండల ప్రతినిధి బృందం వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలం నిత్యం కరువు, కాటకాలకు నిలయంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. కరువు తో పాటు నిరక్షరాస్యత అధికంగా ఉందన్నారు.ఈ ప్రాంతంలో ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని,వెళ్లే సమయంలో వారి పిల్లల చదువులకై ప్రభుత్వ పాఠశాలల్లో వదిలి వెళ్లడం జరుగుతుందని, మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వ్యయప్రయాసలతో వందలాది మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, చదువుకునేందుకు పాఠశాలలు ఉన్నా, ఉండేందుకు వసతి గృహం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.మండల కేంద్రంలో గత 40 సంవత్సరాలుగా డి.ఎన్.టి వసతి గృహం ఉండేదని,పక్కా గృహం లేదని, ఇతర కారణాలు చూపి,నిర్వహణ లోపంతో మూసివేయడం జరిగిందన్నారు.వసతి గృహం లేకపోవడంతో విద్యార్థులు టీసి లు తీసుకొని, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని, దీంతో అడ్మిషన్లు కూడా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో బాలికల వసతి గృహం లేకపోవడంతో కర్నూలు, ఆదోని,హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లి బాలికలు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. పలుమార్లు సమస్యలను అధికారులకు విన్నపించినా వాటిని గాలికొదిలేశారని తెలిపారు. దశల వారీ ఉద్యమాల్లో భాగంగా ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఫలితం లేదని తెలిపారు. కావున తమరు తక్షణమే స్పందించి మండల కేంద్రంలో మూసివేసిన బీసీ బాలుర వసతి గృహాన్ని పునః ప్రారంభించి,బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు హరి, అక్బర్, పురుషోత్తం, శ్రీను, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



**శ్రీశైలం డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానంలో దత్తజయంతిని సందర్భంగా లోకకల్యాణంకోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద వేంచేబు చేసిఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. కాగా ప్రతి గురువారం కూడా దేవస్థానసేవగా సర్కారీసేవగాఈ కైంకర్యం జరిపించబడుతోంది. దత్తజయంతి కారణంగా ఈ విశేషపూజలు జరిపించబడ్డాయి. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామి వారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడుప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్రాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి తాము యిక మీదట అదృశ్యరూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చోని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

## ప్రజాదర్బార్ లో సమస్యల పరిష్కారానికి చర్యలు : ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు





**అమలాపురం డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో అమలాపురం వేల కొలది ప్రజాదర్బార్ లో కి వచ్చిన వినతులు సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అమలాపురం పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన ఈరోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై, తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలకు సంబంధించిన అర్జీలను నేరుగా ఎమ్మెల్యే కి సమర్పించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా ఆలకించారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, రేషన్ కార్డులు, పెన్షన్లు, ఆరోగ్యం వంటి పలు అంశాలకు సంబంధించిన 1030 అర్జీలను ఎమ్మెల్యే ప్రజల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే మా కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకే, ఈ ప్రజా దర్బార్ ద్వారా సమస్యలను తెలుసుకుంటున్నామన్నారు. స్వీరించిన అర్జీలలో తక్షణమే పరిష్కరించదగిన సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. వాటి పరిష్కారం కోసం నిరంతరం పర్యవేక్షిస్తామని హామీ ఇచ్చారు.ఈ ప్రజా దర్బార్ కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, సమస్యల పరిష్కారం కోసం తన కృషి నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే ఆనందరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మిబాబ్జి, అమలాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, కౌన్సిలర్ ఏడిద శ్రీను, ఆశెట్టి ఆదిబాబు, అబ్బాయి వెంకన్న, దిన్నా బాబు, దేవరపల్లి వీరేష్ కుమార్, గెల్లా మీనా కుమారి, మంథా ఫణి, నడింపల్లి ఉదయ బాబు, పచ్చిమాల ఏడుకొండలు, నల్లా చిట్టి, ఎమ్మార్వోలు, ఎండివోలు మున్సిపల్ కమిషనర్ మరియు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

అఖండ భూమి

శుక్రవారం 05-12-2025

# కోనసీమ రైల్వే పనులు వేగవంతం చేయండి

రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరిన ఎంపీ హరీష్ బాలయోగి



**డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వాసుల ఆకాంక్షకు అనుగుణంగా కోటిపల్లి, నర్సాపూర్ రైల్వే లైన్ పనులను వేగవంతం చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి కోరారు. ఈ మేరకు ఢిల్లీ లోని మంత్రి కార్యాలయంలో ఆయనను కలిసి కోనసీమ రైల్వే లైన్ మరియు ద్వారపూడి రైల్వే స్టేషన్ ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరచాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. కోటిపల్లి, నర్సాపూర్ రైల్వే లైన్ కోనసీమ ప్రజల చిరకాల కల అని, వారి ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాబోయే రోజుల్లో రైల్వే లైన్ పనులు మరింత వేగవంతం అవుతాయని తెలిపారు. అలాగే ద్వారపూడి రైల్వే స్టేషన్ లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు, కోనసీమ రైల్వే లైన్ పై ప్రత్యేక దృష్టి సారించేందుకు మంత్రి వైష్ణవ్ సానుకూలంగా స్పందించారని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

# గిరిజన భూములకు పట్టాలు ఇప్పించాలని కలెక్టర్ కోరిన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా.





**శంఖవరం డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం మండలంలోని పరిమితదక గ్రామానికి చెందిన గిరిజన రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు, శంఖవరం మండలంలోని కొండ గౌరంపేట గ్రామ రైతులకు కొండపోడు పట్టాలు జారీ చేయాలని కోరుతూ ఎమ్మెల్యే సత్య ప్రభ, కాకినాడలో కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ షగిలి సన్‌మోహన్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా పోడు వ్యవసాయం సాగిస్తున్న గిరిజనులకు ఇప్పటికీ భూ పట్టాలు లభించకపోవడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. భూ హక్కులు లేనందున ప్రభుత్వం అందించే పథకాలు, రుణాలు, వ్యవసాయ సదుపాయాలు పొందడంలో గిరిజన రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గిరిజనుల జీవనోపాధి రక్షణ కోసం వీరికి తక్షణమే పట్టాలు జారీ చేయాలని కోరారు. కలెక్టర్ కార్యాలయానికి ఎమ్మెల్యే వెంట చేరుకున్న దాదాపు 200 మంది గిరిజనులతో కలెక్టర్ సన్‌మోహన్ ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను విన్నారు. గిరిజనుల సమస్యపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్, వీలైనంత త్వరలో నివారణ చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సమస్యను పూర్తిగా పరిశీలించి, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# తమ్మడపల్లె కాలనీలో డీప్ బోర్ ఏర్పాటు నీటి సంక్షోభానికి శాశ్వత పరిష్కారం



**యర్రగొండపాలెం డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం తమ్మడపల్లె గ్రామంలోని %ూ జ% కాలనీలో నెలలుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు పరిష్కారం దిశగా కీలక చర్యలు చేపట్టారు. కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న లోటును గుర్తించిన జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ రెవరెండ్ డాక్టర్ గుర్రం శేఖర్ సూచనలతో డీప్ బోర్ ఏర్పాటు పనులు వేగవంతం అయ్యాయి. నీటి కొరతను వివరించేందుకు గ్రామ పెద్దలు బిషప్ శేఖర్‌ను కలిసి వినతి చేసిన తరువాత, ఆయన వెంటనే డిసెంబర్ లోపల బోర్ వేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జియాలజిస్ట్‌ను పంపించి స్థల పరిశీలనలు జరిపించగా అనుకూల సూచనలు రావడంతో ఈరోజు ఉదయం బోర్ బండిని గ్రామానికి తరలించి త్రవ్వకాలు ప్రారంభించారు. డీప్ బోర్ పనుల్లో భాగంగా 60 అడుగులకే 3 ఇంచుల నీటి ప్రవాహం లభించడం కాలనీ ప్రజల్లో ఆనందం కలిగించింది. సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య త్వరలోనే ముగియబోతోందన్న నమ్మకంతో వారు హర్షం వ్యక్తం చేశారు. అతి త్వరలో మోటార్ అమర్చి, పైప్‌లైన్ ద్వారా కాలనీ మొత్తం నీటిని అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు కొనసాగుతున్నట్టు జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ట్రెజరర్ సునీతా రూత్ బెన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ కోఆర్డినేటర్ యం.యస్. విజయ్ కుమార్, ఆఫీస్ స్టాఫ్ దివ్యజ్యోతి, సూపర్వైజర్ సింగా ఏసన్న, ఫీల్డ్ వర్కర్లు ప్రేమన్న, జేమ్స్, బి.ప్రభుదాస్, సురేష్, విజయభాస్కర్, ప్రవీణ్, యస్.ప్రభుదాస్‌తో పాటు గ్రామ నాయకులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# పార్లమెంట్ లో ఆంధ్ర రాష్ట్ర ఆరోగ్య పరిస్థితిలపై గళం విప్పిన అరకు ఎంపీ డా.గుమ్మ తనూజరాణి



**అల్లూరి జిల్లా అనంతగిరి (పాడేరు) డిసెంబర్ 4 (అఖండ భూమి న్యూస్ ) :** ఆంధ్ర రాష్ట్రంలో మన్యం జిల్లా అల్లూరి జిల్లాలలో ప్రభుత్వ ఆశ్రమ, గురుకుల, పాఠశాలలల్లోని గిరిజన బాల బాలికల విద్యార్థులు 2024 2025 సంవత్సరములో అధిక సంఖ్యలో మరణించడం జరిగింది, దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజన విద్యార్థుల మరణాలపై పరిష్కారం చేయలేని రాష్ట్ర ప్రభుత్వానికి వివరించినప్పటికీ ఎటువంటి పరిష్కారం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేయడం విడ్డూరమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు, రాష్ట్రంలో తలెత్తిన ఆరోగ్య సమస్యల పై రాష్ట్ర ప్రభుత్వం సరైన రీతిలో స్పందించకపోవడం చాలా బాధాకరం అని ఎంపీ మాట్లాడుతూ శీతకాల సమావేశ పార్లమెంటు స్పీకర్ కి వివరణ ఇవ్వడం జరిగింది,అలాగే ఆంధ్ర రాష్ట్ర ప్రజల యొక్క అవసరాలకు జవాబుదారీగా ప్రతిస్పందించే సమానమైన సరసమైన నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలు సార్వత్రిక ప్రాప్యత నిమిత్తం జాతీయ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆంధ్ర రాష్ట్ర ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య భద్రత జాతీయ భద్రతగా భావించి ముందడుగులు వేయాలని భారత పార్లమెంట్ సాక్షిగా నేడు తన గళం మరోసారి వినిపించిన మన అరుకు పార్లమెంట్ సభ్యురాలు.(ఎంపీ) డా.గుమ్మ తనూజరాణి పార్లమెంట్లు మాట్లాడుతూ తన గిరిజన గిరి విద్యార్థుల మరణాలపై శీతకాల సమావేశ పార్లమెంట్లో ప్రశ్నించడం జరిగింది.

# తుని సర్కిల్ పోలీస్ స్టేషన్లో తనిఖీలు



**డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** వార్షిక తనిఖీల్లో భాగంగా కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ గురువారం తుని సర్కిల్ పోలీస్ స్టేషన్లో తనిఖీలు నిర్వహించారు. సర్కిల్ కార్యాలయానికి విచ్చేసిన ఎస్పీ ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వివిధ రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసుల పూర్వాపరాలను తెలుసుకున్నారు. త్వరితగతిన కేసులన్నిటిని పరిష్కరించాలని ఆదేశించారు. సర్కిల్ పరిధిలో ఉన్న మూడు పోలీస్ స్టేషన్లలో కార్యకలాపాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చ జరిగింది. అనంతరం సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు, తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు, తుని పట్టణ సీఐ గీతా రామకృష్ణ, ఎస్సైలు విజయ్, పాపారావు తదితరులు ఎస్పీ వెంట ఉన్నారు.

## చిత్తులాట ఆడుతున్న నలుగురునీ పట్టుకున్న పోలీసులు



**కొయ్యూరు, అల్లూరి జిల్లా డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం చింతవానిపాలెం గ్రామ శివారు జీడి తోటలో చిత్తులాట ఆడుతుండగా నలుగురు వ్యక్తులను పట్టుకున్నట్టు ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపారు. ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చింతవానిపాలెం శివారు కొందరు రహస్యంగా చిత్తులాట ఆడుతున్నట్టుగా అందిన సమాచారం మేరకు ఆ ప్రాంతంలో దాడిచేయగా నలుగురు వ్యక్తులు పట్టుబడినట్టు ఎస్ ఐ తెలిపారు. వారి వద్ద నుండి రూ.14,500రూపాయిలు సీజ్ చేయడమైనట్టు ఎస్ ఐ తెలిపారు. పై నలుగురు ముద్దాయిలను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్టు ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపారు.

# ప్రతి మహిళకు 16 రకాల ఉచిత టెస్టులు

చిలకలూరిపేటలో 'సఖి సురక్ష' ప్రారంభం



**చిలకలూరిపేట డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని డ్వాక్రా గ్రూపుల్లోని 35 ఏళ్లు నిండిన మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అండగా నిలిచింది. ఇందులో భాగంగా, ప్రతి మహిళకు 16 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా అందిస్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ రఫానీ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 'సఖి సురక్ష' పేరుతో గురువారం చిలకలూరిపేటలో ప్రారంభించారు. పరీక్షలు చేయించుకున్న మహిళలకు ఆయుష్మాన్ భారత్ కార్డులు మరియు వైద్య రిపోర్టులు వాట్సప్ ద్వారా అందజేస్తామని సిబ్బంది పేర్కొన్నారు.

# రోగి చికిత్సకు రూ. 10 వేలు అందించిన వైసీపీ నేత కుంచె రమణారావు



**అల్లవరం మండలం డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** కొమరగిరిపట్నం కొత్త కాలనీ కు చెందిన దివ్యాంగుడు నెల్లి ఏడుకొండలు రోడ్డు ప్రమాదానికి గురై అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా ఏడుకొండలు కుటుంబం పేద కుటుంబం కావడంతో చికిత్స అందించేందుకు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. తాము పడుతున్న ఇబ్బందులను ఏడుకొండలు కుటుంబీకులు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసిపి నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన రమణారావు ఏడుకొండలు చికిత్స నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. బుధవారం ఏడుకొండలు కుటుంబ సభ్యులకు రూ.10వేలు రూపాయలను ను రమణారావు అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన రమణారావు కు ఏడుకొండలు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సాధనాల శ్రీను, నక్క సంపత్ కుమార్, చింతా సూరిబాబు, నాగవరపు పరశురాముడు ,నేరేడుమిల్లి శ్రీనివాసరావు, గంటా లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానం అన్నప్రసాద వితరణ పథకానికి భక్తుని విరాళం



**శ్రీశైలం డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం అన్నప్రసాద వితరణకు పి.రామకృష్ణ,పశ్చిమగోదావరి జిల్లా వారు అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,000 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు పి.దేవికకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# పేట పట్టణంలోని మెగా పేరెంట్స్ డే

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం

విజయవంతం చేద్దాం మండలనేని చరణ్ తేజ



**చిలకలూరిపేట డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,శుక్రవారం నాడు చిలకలూరిపేట పట్టణంలో పర్యటించనున్నారు. 'మెగా పేరెంట్స్ మీటింగ్ మెగా 3.0' కార్యక్రమంలో భాగంగా, స్థానిక శ్రీ శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న 'మెగా పేరెంట్స్ డే' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరవుతారు. ఈ సందర్భంగా, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం పలికేందుకు జనసేన, కూటమి శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

**విజయవంతం చేద్దాం మండలనేని చరణ్ తేజ**

ఈ కార్యక్రమం గురించి జనసేన పార్టీ నియోజకవర్గ యువ నాయకులు, మండలనేని చరణ్ తేజ మాట్లాడుతూ"ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ కళ్యాణ్ రావడం మాకు చాలా సంతోషకరం. విద్యారంగంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో చెప్పే ఈ 'మెగా పేరెంట్స్ డే' కార్యక్రమాన్ని జనసేన, తెలుగుదేశం, బీజేపీ కూటమి నాయకులందరం కలిసికట్టుగా, విజయవంతం చేద్దాం. యువత, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉంది," అని ఆయన పేర్కొన్నారు. మండలనేని చరణ్ తేజ నేతృత్వంలో ఈ కార్యక్రమం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జనసేన, కూటమి నాయకులు, కార్యకర్తలు పవన్ కళ్యాణ్ పర్యటన విజయవంతంపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు.

# నేడు జిల్లాకు రానున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

చిలకలూరి పేటలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో ముఖ్య అతిథిగా పాల్గొననున్న డిప్యూటీ సీఎం.

జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా





**చిలకలూరిపేట డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ శుక్రవారం నాడు పల్నాడు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వెల్లడించారు. చిలకలూరి పేట పట్టణంలోని శ్రీ శారద జెడ్పీ పాఠశాలలో నిర్వహించనున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారని తెలిపారు. గురువారం మధ్యాహ్నం శారద జెడ్పీ పాఠశాల వద్ద జిల్లా కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో కేవలం తల్లిదండ్రులు, విద్యార్థులు మాత్రమే పాల్గొనాలని, ఇతరులు కార్యక్రమానికి దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కృష్ణారావు, డీఆర్వో మురళి, డీఈవో చంద్రకళ, ఆర్డీవో మధులత తహసిల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ పీ.శ్రీ హరిబాబు.అర్బన్ ,రూరల్ సీఐ లు రమేష్, సుబ్బా నాయుడు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం నగర పంచాయతీ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలిగా అవసరాల దేవి






**ప్రత్తిపాడు, డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం నగర పంచాయతీ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలిగా అడ్వకేట్ అవసరాల దేవిని నియమించడంతో ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జ్ ఎల్ గోపీనాథ్ ని ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన అవసరాల దేవిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ కార్యాలయంలో అభినందన సభ ఏర్పాటు చేసి పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ ప్రత్తిపాడు బార్ అసోసియేషన్లో 1982 నుంచి ఇప్పటివరకు కూడా ఏ మహిళా ఈ విధమైన పదవిని చేపట్టలేదని,ఆ ఘనత మహిళ అడ్వకేట్ అవసరాల దేవికి దక్కడం చాలా సంతోషకరమని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని పలువురు న్యాయవాదులు ఆకాంక్షించారు. ఏలేశ్వరం నగర పంచాయతీ మున్సిపల్ స్టాండింగ్ నూతన కౌన్సిల్ సభ్యురాలు అవసరాల దేవి వివాద రహితుడిగా పేరొంది,ఉత్తమ వీఆర్వోగా అవార్డు పొంది ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్న అవసరాల కిషోర్ భార్య కావడం విశేషం. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు,ఐలాజ్ సభ్యులు బుగత శివ,న్యాయవాదులు బొంగులూరి మధుబాబు,అచ్యుత రామారావు (బన్ను),లింగంపల్లి శివ,తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు దీటుగా రాణిస్తున్న దివ్యాంగులు





**క్రిష్ణగిరి డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** సామాన్య ప్రజల తరహా లోనే కొంతమంది దివ్యాంగులు దీటుగా రాణిస్తున్నారని పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆలంకొండ నబి సాహెబ్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా మండలంలోని విభిన్న ప్రతిభావంతులు ర్యాలీ చేసి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో టిడిపి నాయకులు నబి సాహెబ్ మాట్లాడుతూ అంగవైకల్యం శరీరానికి కానీ మనసుకు కాదని దివ్యాంగులు పలు రంగాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు పొందారాన్నారు. ప్రతి దివ్యాంగులకు భగవంతుడు ఏదో ఒక రూపంలో వారికి ఒక నైపుణ్యతను కల్పించాడని, ఇటీవల మన భారత జట్టు క్రికెట్లో ప్రపంచ కప్ సాధించిందని టిడిపి సీనియర్ నాయకులు మద్రి శ్రీరాములు అన్నారు. శారీరక అంగవైకల్యం తో ఉన్న దివ్యాంగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్లను రెట్టింపు చేసి వారిని ఆదుకున్నాడని మండల టిడిపి అధ్యక్షులు దామోదర్ నాయుడు తెలిపారు. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో దివ్యాంగుల సమాఖ్య కార్యాలయానికి మూడు సెంట్ల స్థలాన్ని కేటాయించినట్లు ఇన్చార్జ్ తాసిల్దార్ రాజేష్ పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా మండల దివ్యాంగులు టిడిపి నాయకులకు అధికారులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం మహేష్, టిడిపి మండల కార్యదర్శి గురు స్వామి, తెలుగు యువత అధ్యక్షులు ఎస్ఎండి రఫీ, మండల దివ్యాంగుల సమాఖ్య అధ్యక్షుడు రాజేంద్ర, ఉపాధ్యక్షుడు ఈశ్వరయ్య, కార్యదర్శి సెక్రెటరీ మండల కోఆర్డినేటర్లు వీరేశమ్మ, రాజు, బాల కుల్లాయమ్మ, పత్తికొండ సమాఖ్య నాయకులు హనుమంతప్ప, ఉరుకుందమ్మ, మహేశ్వరి కోశాధికారి హనుమంతు గౌరవ అధ్యక్షుడు గిడ్డయ్య కార్యవర్గ సభ్యులు ధనుంజయ, రాజయ్య, రంగడు, గౌస్, మురళి ,రామలక్ష్మి ,పార్వతమ్మ పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల కష్టాలు గుర్తించిన ఏకైక నాయకుడు చంద్రబాబే : ప్రత్తిపాటి

ఇంద్రధనుస్సు పేరుతో ముఖ్యమంత్రి వరాలు ప్రకటించడంపై విభిన్న ప్రతిభావంతుల హర్షాతిరేకాలు

ప్రత్తిపాటి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



**చిలకలూరిపేట డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** అన్నివర్గాల ప్రజల కష్టాలు, సమస్యలు ఆలకించి.. అందరికీ న్యాయం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ ముందే ఉంటారని చెప్పడానికి విభిన్న ప్రతిభావంతులకు ప్రకటించిన వరాలే నిదర్శనమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఇంద్రధనుస్సు పేరుతో తమకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలపై హర్షం వ్యక్తం చేసిన విభిన్న ప్రతిభావంతులు గురువారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి సమక్షంలో స్థానిక క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ... గత పాలకులు.. ప్రభుత్వాలు దివ్యాంగుల్ని కేవలం ఓట్లకోసమే ఆదరించాయని, టీడీపీ ప్రభుత్వం.. చంద్రబాబు నాయకత్వంలోనే వారికి మంచి గుర్తింపు లభించిందన్నారు. విభిన్న ప్రతిభావంతులుగా వారి సేవల్ని, తెలివితేటల్ని పార్టీ కార్యక్రమాలకు వినియోగించడం కూడా చంద్రబాబు ఆలోచననే ప్రత్తిపాటి చెప్పారు. తమలోని లోపాలను ఏమాత్రం లెక్కచేయకుండా, దిగులు.. ఆందోళన చెందకుండా సామాన్య ప్రజలకు ధీటుగా విభిన్న ప్రతిభావంతులు రాణిస్తున్న తీరు నిజంగా ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, విభిన్న ప్రతిభావంతులు నాయకులు బాణావత్ శివ నాయక్, సత్తెనపల్లి చిన్న అప్పయ్య, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం పరిధిలోగిరిప్రదక్షిణ



**శ్రీశైలం డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవస్థానంలో పౌర్ణమి ఘడియలు రావడంతో దేవస్థానం శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నది. శ్రీస్వామిఅమ్మవార్ల మహామంగళహారతుల అనంతరం ఈ గిరిప్రదక్షిణ ప్రారంభవుతుంది. ఆలయ మహాద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగాధరమండపం, అంకాళమ్మ ఆలయం, నందిమండపం, బయలువీరభద్రస్వామి ఆలయం నుండి అలంకారేశ్వర ఆలయం మీదుగా వలయ రహదారిపైకి చేరుకుంటుంది. అక్కడి నుండి సారంగధర మఠం మీదుగా సాగి హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్దకు చేరుకుంటుంది. హేమారెడ్డి మల్లమ్మ మందిరం నుంచి మహిషాసురమర్ధిని, రుద్రాక్షమఠం, విభూతిమఠాల మీదుగా రుద్రవనంలోకిచేరుకుంటుంది. రుద్రవనం నుంచి నందిమండపం వద్దకు రావడంతో ఈ గిరి ప్రదక్షిణ ముగుస్తుంది. శ్రీశైలక్షేత్రములోని ప్రాచీనమఠాలను, ఆలయాలను భక్తులచేత దర్శింపజేయిస్తూ వారిలో భక్తిభావాలను మరింతగా పెంపొందింపజేయాలని, అదేవిధంగా క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహించడం జరుగుతోంది. గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులందరికీ ప్రదక్షిణానంతరం శ్రీస్వామివార్లదర్శనం కల్పించబడుతోంది.

## ప్రజా సమస్యల పరిష్కరించడంలో ముందుండే నాయకుడు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ... రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన రావు

యాదవల పేటలో ఎమ్మెల్యే సహకారంతో బోరు వేయించి ప్రజల తాగునీటి కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే





**కాకినాడ జిల్లాగండేపల్లి డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి గ్రామంలో యాదవుల పేటలో నీటి ఇబ్బంది తో ప్రజలు తాగునీటి ఇక్కట్లు పడుతున్నారని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కి గ్రామ పెద్దలు తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి మాసిన సత్యనారాయణ ఇంటి ఆవరణలో వారి స్థలం ఇవ్వగా అందులో బోరు ఎమ్మెల్యే గ్రాంట్ తెచ్చి తక్షణం బోరు కొట్టడం జరిగింది. ఆ బోరును గురువారం గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ మన ప్రియతమ నాయకులు,అపర భగీరథులు జ్యోతుల నెహ్రూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందుంటారని గండేపల్లి లో ప్రజల తాగునీటి కష్టాలు తీర్చిన ఆయన కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ సందర్భంలో స్థలదాత మాసిన సత్యనారాయణ (సత్తిబాబు) కి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ, ఆళ్ల సత్తిబాబు, సుంకవిల్లీ రమేష్, పైల వెంకన్న, బోల్లిన వెంకట్రావు, బొల్లిన వేణు, బొల్లిన గోవిందు,సుంకవిల్లి హనుమాన్, యాక పరదేశి నాయుడు, పైల రమణ, మాచిన బాబురావు, పోతుల బుల్లిదొర, సానిపినీ తాతారావు, పేరారపు అబ్బులు, పెనుగాడి నాగరాజు, ఇనప కోళ్ల సంజీవయ్య, బుగతా నూకరాజు, కునుకు పెద్దిరాజు, పైపూరి సారంగబాబు,ఓగ్గు గణపతి, కొమ్ముకూరి శ్రీను, ఏజెంట్ రమణ, ఆళ్ల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## అరకు-పాడేరు అభివృద్ధి చేయాలని పర్యటక శాఖ మంత్రికి వినతి పత్రం

ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం



**అల్లూరి జిల్లా అనంతగిరి (అరకు) డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లాలో అరుకులోయ మరియు పాడేరు ప్రాంతాలను మరింత పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని వినతి పత్రం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందులు దుర్గేష్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి ఆయన తో మాట్లాడిన ఎస్టీ కమిషన్ సభ్యులు కిల్లో సాయిరాం, కద్రక మల్లేశ్వరరావు, అల్లూరి జిల్లా అరకులోయ, పాడేరు, లంబసింగ్, బొర్రా గృహాలు, డుంబ్రిగుడ చాపరాయి, కటికి వాటర్ ఫాల్స్,ప్రముఖ పర్యటక ప్రదేశాన్ని మరింత అభివృద్ధి దిశగా చేయాలని మంత్రి గారిని వివరణ ఇవ్వడం జరిగింది, ఈ పర్యటక ప్రాంతాలు ప్రకృతి సౌందర్యం, ఆదివాసి సంస్కృతి, చారిత్రక ప్రాధాన్యతలతో ప్రత్యేక గుర్తింపు పొందినటువంటి పర్యాటక ప్రాంతాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చర్యలు చేపట్టాలని ఎస్టి కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం పర్యాటక శాఖ మంత్రిని వినతి పత్రం ఇవ్వడం జరిగింది, అలాగే మంత్రి గారు కూడా దీనిపై సానుకూలంగా స్పందించటం జరిగింది, అరుకుపాడేరు పర్యాటక అభివృద్ధి దిశగా ఇది మరో ముఖ్యమైన ముందడుగు చేయాలనీ ఎస్టి కమిషన్ సభ్యులు కోరారు.

## శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలదేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా కమలేక్షిని నిత్య విద్యాలయము, విజయవాడ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటుచేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, మూషికవాహన, శివశివ శంకరా, ఆనందతాండవం, తాండవ నృత్యం, శంభో శివశంభో ,ఓం నమశ్శివాయ తదితర గీతాలకు లక్ష్మి, ఉజ్జ్వల, వెన్నెల, రత్న, ధరణి, సాహితీ, సత్య, ప్రణిత, నిఖిల, దివ్య తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి

## చెరుకుపల్లిలో చెన్నకేశవ నగర్లో విద్యుత్ వీధిలైట్ల ఆధునికరణ

ఎం ఆర్ కే మూర్తి




**చెరుకుపల్లి డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని గ్రామాలను సైతం పట్టణాల స్థాయిలో అభివృద్ధి చేసే విధంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఎం ఆర్ కె మూర్తి అన్నారు. గురువారం చెరుకుపల్లి గ్రామ శివారు చెన్నకేశవ నగర్ లో విద్యుత్ వీధిలైట్ల ఆధునీకరణను ఆయన ప్రారంభించారు. కాలనీలో 8 అంతర్గత రహదారులు ఏర్పాటు చేసిన వీధిలైట్లను ఆయన స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులను వేగవంతంగా నిర్వహిస్తున్నామని ప్రజలు కూడా ఇందుకు సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సహకారంతో రానున్న కాలంలో కాలనీలో మరింత ఉన్నత స్థాయిలో విద్యుత్ సరఫరా ఆధునీకరణకు ప్రతిపాదనలు ఆమోద స్థాయిలో ఉన్నాయని ప్రతిపాదనలు ఆమోదం అనంతరం ఆధునీకరణ కూడా చేపట్టనున్నట్లు ఎం ఆర్ కే తెలిపారు. కాలనీకి గత సంవత్సరం 20 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణం కొంతమేరకు పూర్తి చేసామని మిగిలిన రోడ్డు నిర్మాణం త్వరలో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ గుమస్తా ,ఎలక్ట్రిషన్ నాంచారయ్య,కాలనీవాసులు ఉప్పలపాటి వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు

# పేరెంట్స్ టీచర్స్ మెగా కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా పవన్ రావడం ప్రజల అదృష్టం : ప్రత్తిపాటి

విద్యార్థుల విద్యాప్రగతి.. ప్రవర్తన.. ప్రతిభా పాటవాలపై తల్లిదండ్రుల అవగాహన కోసమే పీటీఎం కార్యక్రమం.

మంత్రి నారాలోకేశ్ విప్లవాత్మక సంస్కరణల్లో పేరెంట్స్.. టీచర్స్ మెగా మీట్ ఒకటి.

స్థానిక శారదా హైస్కూల్లో నేడు జరగనున్న పీటీఎం కార్యక్రమ ఏర్పాట్లు పరిశీలించి, మీడియాతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.








**చిలకలూరిపేట డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థుల భవిష్యత్ ను మెరుగుపరిచి, వారి జీవితాల్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతోనే విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విద్యారంగంలో పలు విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని, వాటిలో పేరెంట్స్.. టీచర్స్ మెగా మీట్ (పీటీఎం) కార్యక్రమం ఒకటని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన పట్టణంలోని శారదా హైస్కూల్ ప్రాంగణంలో శుక్రవారం జరగనున్న పీటీఎం కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించి, మీడియాతో మాట్లాడారు. విద్యార్థుల విద్యాప్రగతి.. ప్రవర్తన.. ప్రతిభా పాటవాల గురించి తల్లిదండ్రులు తెలుసుకోవడం.. తమ పిల్లలపై వారు ప్రత్యేక శ్రద్ధ పెట్టేలా చేయాలన్న సదుద్దేశంతోనే మంత్రి లోకేశ్ పీటీఎం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రత్తిపాటి చెప్పారు.

**పవన్ రాక ప్రజల అదృష్టం..**

చిలకలూరిపేట పట్టణంలోని శారదా జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగే పీటీఎం కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రత్యేక అతిథిగా రానుండటం నియోజకవర్గ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో పవన్ కల్యాణ్ ను ప్రచారానికి రప్పించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశామని, అప్పటి ఆయన బిజీ షెడ్యూల్ వల్ల అది సాధ్యపడలేదన్నారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో రేపు ఆయన విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పీటీఎం కార్యక్రమంలో పాల్గొని, వారితోనే కలిసి భోజనం చేస్తారని ప్రత్తిపాటి చెప్పారు. పీటీఎం కార్యక్రమానికి విద్యార్థులు... తల్లిదండ్రులను మాత్రమే అనుమతిస్తామని, పవన్ కల్యాణ్ అభిమానులు. జనసేన శ్రేణులు, టీడీపీ, బీజేపీ శ్రేణులకు పవన్ కల్యాణ్ తర్వాత సమయం కేటాయిస్తారని, దాదాపు రెండుగంటల వరకు ఆయన పట్టణంలోనే ఉంటారని ప్రత్తిపాటి తెలిపారు. పవన్ కల్యాణ్ అభిమానులు.. కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సంయమనంతో వ్యవహరించి, విద్యార్థులు..

**తల్లిదండ్రులతో పవన్ సమావేశానికి ఇబ్బందులు కలిగించకుండా ఉండాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు.**

పీటీఎం కార్యక్రమ ఏర్పాట్లు పరిశీలించిన ప్రత్తిపాటి వెంట ఈ కార్యక్రమంలో డిఆర్వో మురళి, ఆర్డీవో మధులత, డీఎస్పీ హనుమంతరావు, డీఈవో చంద్రకళ, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, బిజెపి నేతలు మల్లెల శివనాగేశ్వరరావు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, ఎమ్మార్వో షేక్ మహమ్మద్ హుస్సేన్, వివిధ హోదాలలో ఉన్న అధికారులు, పోలీసులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ దత్త జయంతి వేడుకలు



-క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో గావ్ ను జుమ్మన్..

-వేలాదిక తరలివచ్చిన క్షత్రియ బంధువులు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, గత 40 సంవత్సరాల నుండి క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో దత్త పౌర్ణమి రోజు శ్రీ దత్త జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం లాగే గురువారం గోల్ బంగ్లా గుండం పై ఉన్న దత్తాత్రేయ మందిరంలో దత్త జయంతి వేడుకలను క్షత్రియ బంధుమిత్రులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. శివయ్యకు పంచామృతాలతో అభిషేకం, హోమం చేశారు. సాయంత్రం దత్తాత్రేయుని బారసాల చేసి క్షత్రియులు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం క్షత్రియ సమాజ్ దాతల సహాయంతో క్షత్రియ భక్తులకు పెద్ద ఎత్తున గావ్ ను జుమ్మన్(ఊరు భోజనం) తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ వేడుకలకు క్షత్రియ బంధుమిత్రులు వేలాదిగా తరలివచ్చారు. అనంతరం క్షత్రియ సమాజ్ అధ్యక్షుడు రెడ్డి ప్రకాష్ మాట్లాడుతూ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే సంవత్సరం దత్త జయంతి వేడుకలను మరింత ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ వేడుకల్లో కార్యదర్శి బారెడు గంగ మోహన్, కన్వీనర్ షికారి శ్రీనివాస్, కో కన్వీనర్ డీకే శ్రీనివాస్, ప్రాంతీయ సమాజ్ కార్య నిర్వహణ కార్యదర్శి ఖాందేష్ శ్రీనివాస్, ప్రాంతీయ సమాజ్ కార్యదర్శి పడాల్ గణేష్, యువజన సమాజ్ కార్యదర్శి నీరజ్, క్షత్రియ సమాజ్ సభ్యులు సాత్పుతే శ్రీనివాస్, బారెడు బాలాజీ, పాన్ శ్రీను, జెస్సు ఆనంద్, జస్సు శ్రీనివాస్, సంతని విజయ్, సంతని అశోక్, చౌల్ రాజ్ కుమార్, కర్తన్ గంగా మోహన్, రాజేందర్, పోహార్ శైలేష్, క్షత్రియ సమాజ్ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు ఉన్నారు.

## నాయికంపేట పోలింగ్ స్టేషన్ ను సందర్శించిన బెల్లంపల్లి ఏసీపీ



**బెల్లంపల్లి డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా గురువారం బెల్లంపల్లి ఏసిపి రవికుమార్,సిఐ తాండూర్,కన్నపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిటికల్ పోలింగ్ స్టేషన్ అయినా నాయికంపేట పోలింగ్ స్టేషన్ ను సందర్శించారు.నాయకంపేట విలేజస్ తో మాట్లాడినారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి మాట్లాడుతూ...రాబోవు గ్రామపంచాయతీ ఎలక్షన్లలో ఎవరైనా పోటీ చేసుకోవచ్చు ప్రతి ఒక్కరు కూడా వారి ఓటు హక్కును నిర్భయంగా తమకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసుకోవచ్చు,అంతేగాని ఎవరైనా ఓటర్లను భయపెట్టడం గాని పోటీ చేసే అభ్యర్థులను భయపెట్టడం లాంటివి చేసినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎసిపి హెచ్చరించినారు.ముఖ్యంగా యువకులు ఎన్నికలకు సంబంధించిన గొడవలలో ఉన్నట్లయితే వారి మీద కేసులు నమోదు చేయబడతాయన్నారు.భవిష్యత్తులో వారికి ఉద్యోగం కోసం అప్లై చేసుకున్నప్పుడు ఉద్యోగం రాకుండా పోతుందని,అందువల్ల ఎటువంటి గొడవలలో తలదూర్చవద్దని ఏసిపి తెలియజేసినారు.ప్రతి ఒక్క ఓటరు నిర్భయంగా ఓటు వేసేందుకు తగిన బందోబస్తు పోలీస్ శాఖ తరపు నుంచి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేసినారు.ఎవరైనా భయభ్రాంతులకు గురి చేసినట్లయితే నేరుగా పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయవలెనని ఏసీపీ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సీఐ దేవయ్య, కన్నపల్లె ఎస్సై భాస్కర్ రావు, కన్నెపల్లి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## వీధి కుక్కలు వెంబడించడంతో ద్విచక్ర వాహనంపై నుండి పడి యువకుడు మృతి.....



**గీసుకొండ డిసెంబర్ 4. (అఖండభూమి న్యూస్):** వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని ఏలుకుర్తి గ్రామానికి చెందిన ఆడెపు శివకుమార్ (24) హనుమకొండలో ఉద్యోగం ముగించుకొని వస్తున్న క్రమంలో భాగంగా మచ్చాపూర్ గ్రామంలో వీధి కుక్కలు వెంట పడడంతో తప్పించుకునే ప్రయత్నంలో వేగంగా వాహనాన్ని నడిపారు. ఆ వేగంలో వాహనం అదుపుతప్పి సమీపంలోని డ్రైనేజీలో పడి శివకుమార్ మృతి చెందిన సంఘటన పలువురుని కంటతడి పెట్టించింది. రాష్ట్రంలో వీధి కుక్కల వల్ల రోజుకు ప్రాణం పోతున్న ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు మండిపడుతున్నారు....

## క్యూ న్యూస్ కార్యాలయం ముందు పెట్రోల్ పోసుకొని యువకుడి ఆత్మహత్యాయత్నం

స్పందించిన పోలీసులు, హాస్పిటల్ కు తరలింపు....



**హైదరాబాద్ డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ సాయి అనే యువకుడు హైదరాబాదులోని క్యూ న్యూస్ కార్యాలయానికి వచ్చాడని కార్యాలయ సిబ్బంది చెప్పారు. ఆయన ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న కలిసేందుకు వచ్చానని చెప్పడంతో స్పందించినవారు ఆయన కార్యాలయంలో లేరని రేపు ఉదయం రావాలని సాయికి చెప్పి పంపించారు. అక్కడుంది కిందికి వచ్చిన సాయి క్యూ న్యూస్ కార్యాలయం ముందు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నారు. గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మంటలను ఆర్పి, యువకుడిని స్థానిక హాస్పిటల్కు తరలించారు. ప్రస్తుతం సాయి ఆరోగ్యం విషమంగా ఉందని తెలుస్తోంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వెంటనే గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సాయిని పరామర్శించారు. బీసీలకు రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు తీరని అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు....

## హెచ్ సి ఎల్ జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన ఆలేరు విద్యార్థులు



**ఆలేరు డిసెంబర్ 4. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ఏకశిలా పబ్లిక్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న షేక్ అబ్దుల్ ఖాదర్ గురువారం నాడు నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో పాల్గొని మెరుగైన ప్రతిభను ప్రదర్శించి, జిల్లాస్థాయి హెచ్సీఎల్ క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏకశిలా పాఠశాల యాజమాన్యం అబ్దుల్ ఖాదర్ ను అభినందించారు. క్రీడాకారులు విద్యతోపాటు తమలోని క్రీడా నైపుణ్యాన్ని బయట ప్రపంచానికి చాటి చెప్పి, ఉన్నత శిఖరాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తల్లిదండ్రులు, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు...

## సినిమా అవకాశాల ముసుగులో 9వ తరగతి విద్యార్థిపై లైంగిక దాడి....





**హైదరాబాద్ డిసెంబర్ 4.(అఖండభూమి న్యూస్):** సీరియల్స్, సినిమాలలో అవకాశాలిప్పిస్తామని నమ్మించి, 9వ తరగతి విద్యార్థిపై లైంగిక దాడికి పాల్పడ్డ కో డైరెక్టర్, కెమెరామెన్, నిందితులకు సహకరించిన బాలిక పెద్దమ్మ. వివరాల్లోకి వెళితే హైదరాబాద్ లోని ఫిలిం నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 9వ తరగతి చదువుతున్న బాలిక (9) తన పెద్దమ్మ దగ్గర నివసిస్తుంది. బాలిక పెద్దమ్మకు పరిచయస్తులుగా ఆమె ఇంటికి తరచూ వస్తున్న నేపథ్యంలో బాలికపై కన్నేసిన కడప జిల్లాకు చెందిన సినిమా కో డైరెక్టర్ బండి వెంకట శివారెడ్డి, కెమెరామెన్ పెనికెలపాటి అనిల్ అనే ఇద్దరు వ్యక్తులు. ఇదే విషయాన్ని వారు బాలిక పెద్దమ్మకు తెలుపగా, వారిద్దరికి సినీపరిశ్రమలో మంచి పలుకుబడి ఉందని, వారితో చనువుగా ఉంటె మంచి అవకాశాలు వస్తాయని బాలికను నమ్మించిన పెద్దమ్మ. పెద్దమ్మ మాటలు విని వారితో చనువుగా మాట్లాడుతున్న నేపథ్యంలో, పలుమార్లు బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిధితులు. జరిగిన విషయాన్ని బాలిక తన పాఠశాల ఉపాధ్యాయులకు తెలుపగా, ఆమె పిర్యాదు మేరకు బాలిక పెద్దమ్మ, ఇద్దరు సినీ పరిశ్రమ చెందిన వారిపై పోక్సో కేసు నమోదు చేసి, అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు....

## ఘనంగా దత్తాత్రేయ స్వామి జయంతి



**సూర్యాపేట, డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలోని సాయిబాబా దేవాలయంలో దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచామృతాభిషేకం చేసి స్వామి వారిని విశేష అలంకరించారు. పిల్లలకు విద్యలో, వివాహం కాని వారికి, ఉద్యోగం తొందరగా రావాలనుకునే వారు, గురుబలం తగ్గిన వారు స్వామి వారికి పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కర్నాటి రవిరేణుక దంపతులు, పోతుగంటి మల్లికార్జున్‌సునిత దంపతులు, అర్చకులు విశ్వేశ్వర శర్మ, గంగాధర శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుదాం....

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జహంగీర్ పిలుపు...



**భువనగిరి డిసెంబర్ 4. (అఖండభూమి న్యూస్)**: దేశంలో దోపిడి రహిత సమసమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన మొగిలి పెంటారెడ్డి ఆశయాలను అమలు చేసేందుకు పార్టీ శ్రేణులు పునరంకితమై ప్రజా పోరాటాలను విస్తృతపరచాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల బొమ్మాయిపల్లికి చెందిన మొగిలి పెంటా రెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ, బుధవారం నాడు మరణించిన విషయం తెలుసుకున్న ఆయన హుటాహుటిన పార్టీ నాయకులతో కలిసి, పెంటా రెడ్డి నివాసానికి వెళ్లి, ఆయన పార్థివ దేహం పై పూలమాలలు వేసి, పార్టీ జెండాను కప్పి, నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ పెంటా రెడ్డి ఉమ్మడి భువనగిరి డివిజన్ కమిటీ సభ్యులుగా, రైతు సంఘం డివిజన్ అధ్యక్షులుగా, బొమ్మాయిపల్లి సిపిఎం శాఖ కార్యదర్శిగా పనిచేసిన ఆయన భువనగిరి డివిజన్లో ప్రజాసంఘాల నిర్మాణంలో ఎంతో చొరవ చూపించారని గుర్తు చేశారు. వ్యవసాయ కూలీల రేట్ల పెంపు, భువనగిరి పట్టణంలోని అసంఘటిత రంగ కార్మికులైన హమాలీ, పవర్ లూమ్స్, బీడీ కార్మికులకు కనీస వేతనాల పెంపు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని జరిగిన ఉద్యమాలలో ఆయన ముందుండి పోరాడారని చెప్పారు. బొమ్మాయిపల్లి లో అమరజీవి రామచంద్రారెడ్డి హత్యకు గురైన అనంతరం ఆయన ఆశలను కొనసాగిస్తూ, బొమ్మాయిపల్లి లో పార్టీని నిర్మాణం చేయడంలో ముఖ్యపాత్ర పోషించి, ప్రజల మనిషిగా గుర్తింపు పొందారని కొనియాడారు. ఆయన ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకురాలు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, సీనియర్ నాయకులు గద్దె నరసింహ, జిల్లా నాయకులు ఎండి పాషా, బండారు నరసింహ, నాయకులు జిట్టా దనప రెడ్డి, చీరక బుచ్చిరెడ్డి, దండు పద్మారావు, యాదగిరి, ఆడకు యాదగిరి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బందెల ఎల్లయ్య, వనం రాజు, పట్టణ నాయకులు వల్దాస్ అంజయ్య, పర్వత బాలకృష్ణ, దండు గిరి, బొమ్మాయిపల్లి శాఖ కార్యదర్శి బండి రవి, నాయకులు ఈర్ల రాహుల్, దండు లత, పెంటా రెడ్డి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ప్రజలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల భద్రత చర్యలపై రాష్ట్ర డీజీపీ సమీక్ష





- ఉమ్మడి జిల్లా అధికారులతో కీలక సమావేశం

- శాంతియుత మరియు పారదర్శక గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తి సిద్ధం.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పర్యటనకు వచ్చేసిన సంధర్భంగా జిల్లా ఎస్పీ మరియు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం డీజీపీ పోలీసు గౌరవ వందనం స్వీకరించి, గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మరియు నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ల ద్వారా ఎన్నికల సంసిద్ధతను తెలియజేశారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లకు ప్రత్యేక భద్రతా ప్రణాళికలు, బౌండోవర్ చర్యలు, చెక్‌పోస్టులు, ఎన్ఫోర్స్మెంట్ బృందాల పనితీరు, స్వాధీనపు వివరాలు, పోలింగ్ రోజు భద్రతా ఏర్పాట్లు మొబైల్ టీమ్స్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ తదితర అంశాలను సమగ్రంగా వివరించారు. జిల్లా పరిధిలోని డీఎస్పీలను డీజీపీ స్వయంగా మాట్లాడి వారి పరిధిలోని భద్రతా ఏర్పాట్లు, సమస్యలు మరియు ఫోర్స్ వినియోగంపై ప్రత్యక్ష వివరాలు సేకరించారు. రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, మాట్లాడుతూ,ఎన్నికల సమయం ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకం అని ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలను అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతీ ఒక్కరూ వారి ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు, భయభ్రాంతులకు లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే వాతావరణాన్ని కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని అధికారులకు తెలియజేశారు. జిల్లాలోని సున్నితమైన పోలింగ్ కేంద్రాల గ్రామాల వివరాలను అడిగి అక్కడ తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, ద్వేషపూరిత పోస్టులు లేదా ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే కార్యకలాపాలను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కరు ఎన్నికల నియమనిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఎన్నికల అనంతరం ఆదేరోజు విజయోత్సవ ర్యాలీలయందు వివాదములు తలెత్తే అవకాశాలు ఉన్నందున ఎవరు ర్యాలీలు తీయరాదని తెలిపారు. జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ ఉన్నందున ముదస్తూ అనుమతులు తప్పనిసరి అని సూచించారు. ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కామారెడ్డి జిల్లాలో ఎన్నికల సందర్భంలో బైండోవర్ చేసిన వ్యక్తులలో ఐదుగురు ప్రవర్తన నిబంధనలను ఉల్లంఘించగా, వారి పూచికత్తుగా చూపిన డబ్బులపై జరిమానా విధించబడింది. బైండోవర్ పేపర్‌కు మాత్రమే పరిమితం కాకుండా, ఎవరైనా బైండోవర్ సంబంధిత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే జరిమానా విధించబడతుందని స్పష్టంగా తెలిపారు. అలాగే, ఈ నియమాలను మళ్లీ ఉల్లంఘించిన వ్యక్తులపై చట్టపరమైన తగు చర్యలు కూడా తీసుకోబడతాయని పేర్కొన్నారు. ప్రజల భద్రత, రక్షణ పోలీసుల ప్రధాన లక్ష్యం అని డీజీపీ పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీ యం.రాజేష్ చంద్ర, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య,అదనపు ఎస్పీ (అడ్మిన్) కే. నరసింహారెడ్డి నిజామాబాద్ అదనపు కమీషనర్ బస్వారెడ్డి, కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి, ఉమ్మడి జిల్లాల డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

# స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా మూడోసారి చందు నాయక్ పోటీ



**సారపాక, డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల రాజకీయం ఆసక్తికరంగా మారింది చేసిన అభివృద్ధి బలమని ప్రజల ఆశీస్సులే తన అండ అని నమ్ముతూ మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్ ముచ్చటగా మూడోసారి ఎన్నికల బరిలో ఇల్లు ఇచ్చారు ఏ రాజకీయ పార్టీ అండ లేకుండా కేవలం స్థానికత గతంలో చేసిన సేవా కార్యక్రమాలనే నమ్ముకుని ఆయన మరోసారి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. గతంలో సుమారు 20 ఏళ్లపాటు సర్పంచిగా ఏకధాటిగా సేవలందించి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న తన తండ్రి ధరావత్ రాజు వారసత్వాన్ని చందు నాయక్ కొనసాగిస్తున్నారు. రెండు పర్యాయాలు సర్పంచిగా పనిచేసిన చందు నాయక్ భారీ మెజారిటీతో విజయాలు సాధించి తన సత్తా చాటారు ఇప్పుడు అదే నమ్మకంతో మూడోసారి ప్రజాక్షేత్రంలోకి అడుగు పెట్టారు. రాబోయే ఎన్నికల కోసం చందు నాయక్ ఎనిమిది అంశాలతో కూడిన తన అభివృద్ధి అజెండాను విడుదల చేశారు. గెలిచిన వెంటనే ఈ క్రింది పనులను చేపడతానని హామీ ఇస్తున్నారు. పెండింగ్ లో ఉన్న సిసి రోడ్ల నిర్మాణం డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ మరియు నూతన వీధి దీపాల ఏర్పాటు,పాత బోర్లకు మరమ్మత్తులు అవసరమైన చోట కొత్త బోర్లు వాటర్ ట్యాంకుల నెలవారి శుభ్రత,స్థానిక నిరుద్యోగ యువతకు వారి విద్యార్హతల ఆధారంగా ఐటిసి లో ఉద్యోగ అవకాశాల కోసం కృషి,పేద మధ్యతరగతి ప్రజలకు హౌసింగ్ సమస్యల పరిష్కారం,వృద్ధులు వికలాంగులకు ప్రత్యేక సహాయ సహకారాలు అందించడం వారానికి ఒకసారి స్పెషల్ డ్రైవ్ ద్వారా గ్రామ శుభ్రత చెత్త సేకరణ, క్రమం తప్పకుండా పాగింగ్,దోమల నియంత్రణ ఉచిత ఆరోగ్య శిబిరాలు,పాఠశాల అభివృద్ధి మహిళలకు స్వయం ఉపాధి దిశగా ప్రోత్సాహం.

**ఆదర్శ గ్రామమే నా లక్ష్యం:చందు నాయక్**

ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ మా నాన్నగారి సేవా స్ఫూర్తి నన్ను నడిపిస్తుందని పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉన్నానని సారపాకను జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అని,ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వ మ్ముచేయనని,ఈసారి కూడా సారపాక ప్రజలు ఆశీర్వదించి బ్యాట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం





**వెల్దుర్తి డిసెంబర్ 04 (అఖండ భూమి న్యూస్) :** మండల కేంద్రమైన వెలుగుర్తి పట్టణం నందు జనసేన పార్టీ కార్యాలయం మండల అధ్యక్షులు ముత్యాల బాబ్జి ప్రారంభం చేసినట్లు జనసేన పార్టీ కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు ముత్యాల బాబ్జి మాట్లాడుతూ.. ఇతర పార్టీలతోపాటు జనసేన పార్టీ కార్యాలయం కూడా ఉండాలని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ గ్రామాన జనసేన పార్టీ జెండాలు రెపరెపలాడాలని తెలిపారు. ఎందుకు జనసేన పార్టీ కార్యకర్తలు జన సైనికులుగా ఉండి పార్టీని ముందుకు నడిపించాలని కోరారు. స్థానిక కొత్త బస్టాండు నందు పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే జనసేన పార్టీ కార్యాలయాన్ని సంప్రదిస్తే సమస్యలను పరిష్కరించేందుకు జనసేన పార్టీ తరఫున కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ నెలలో 12 రోజు పాటు బ్యాంకులకు సెలవు.. ఏయే రోజుల్లో అంటే..




బ్యాంకు శాఖలు మూసి ఉన్నప్పటికీ , నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, లు వంటి డిజిటల్ బ్యాంకింగ్ సేవలు యథావిధిగా పనిచేస్తాయి. అయితే, చెక్కు క్లియరెన్స్, డిమాండ్ డ్రాఫ్ట్, పాస్‌బుక్ అప్‌డేట్‌లు వంటి కొన్ని సేవలు బ్యాంకు శాఖల ద్వారా మాత్రమే.. జూన్ నెలలో మీకు బ్యాంకు సంబంధిత పని ఉంటే ఈ వార్త మీకు ఉపయోగకరంగా ఉంటుంది. చాలా మంది ప్రతి రోజు బ్యాంకుల పని నిమిత్తం వెళ్తుంటారు. అలాంటి వారు నెలలో ఏయే రోజుల్లో బ్యాంకులకు సెలవులు ఉన్నాయో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఇప్పుడు మే నెల ముగియనుంది. జూన్ 2025లో భారతదేశంలోని బ్యాంకులు మొత్తం 12 రోజుల పాటు మూసి ఉండనున్నాయి. ఇందులో జాతీయ, ప్రాంతీయ పండుగలు అలాగే సాధారణ వారపు సెలవులు కూడా ఉంటాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించిన ఈ సెలవుల జాబితా ప్రకారం, బ్యాంకు కస్టమర్లు తమ ఆర్థిక పనులను ముందుగానే ప్లాన్ చేసుకోవచ్చు

**జూన్ 2025 బ్యాంకు సెలవుల జాబితా:**

జూన్ 1 (ఆదివారం) వారపు సెలవు

జూన్ 6 (శుక్రవారం) బక్రీద్ సందర్భంగా కేరళ రాష్ట్రంలో బ్యాంకులు బంద్.

జూన్ 7 (శనివారం) బక్రీద్ (గుజరాత్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, కేరళ మినహా అన్ని రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు.)

జూన్ 8 (ఆదివారం) వారపు సెలవు

జూన్ 11 (బుధవారం) సంత్ కబీర్ జయంతి / సాగా దావా (సిక్కిం, మేఘాలయలో బ్యాంకులు మూసి ఉంటాయి.)

జూన్ 14 (శనివారం) రెండవ శనివారం (అన్ని బ్యాంకులకు సెలవు)

జూన్ 15 (ఆదివారం) వారపు సెలవు

జూన్ 22 (ఆదివారం) వారపు సెలవు

జూన్ 27 (శుక్రవారం) రథయాత్ర / కాంగ్ (ఒడిశా, మణిపూర్‌లో బ్యాంకులు మూసి ఉంటాయి.)

జూన్ 28 (శనివారం) నాల్గవ శనివారం (అన్ని బ్యాంకులకు సెలవు)

జూన్ 29 (ఆదివారం) వారపు సెలవు

జూన్ 30 (సోమవారం) రెమ్నా ని (మిజోరంలో బ్యాంకులు బంద్

ఈ సెలవులు అన్ని రాష్ట్రాలకు వర్తించకపోవచ్చు. ఆయా రాష్ట్రాల పండగలు, వివిధ కార్యక్రమాలను బట్టి ఉంటాయని గుర్తించుకోండి. అందుకే కస్టమర్లు తమ తమ రాష్ట్రాల బ్యాంకు సెలవుల జాబితాను తనిఖీ చేయాలని సూచించారు. బక్రీద్ కారణంగా జూన్ 6 (శుక్రవారం) కేరళలోని కొచ్చి, తిరువనంతపురంలో సెలవు ఉంటుంది. జూన్ 7 (శనివారం) బక్రీద్ కారణంగా దేశవ్యాప్తంగా (కొన్ని రాష్ట్రాలు మినహా) బ్యాంకులు మూసి ఉంటాయి. దీని తరువాత జూన్ 8 (ఆదివారం) వారపు సెలవు ఉంటుంది. అంటే ఈ నగరాల్లో 3 రోజుల సుదీర్ఘ వారాంతపు సెలవులు ఉండవచ్చు.

**బ్యాంకింగ్ పని ఇలా జరుగుతుంది:**

బ్యాంకు శాఖలు మూసి ఉన్నప్పటికీ , నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, లు వంటి డిజిటల్ బ్యాంకింగ్ సేవలు యథావిధిగా పనిచేస్తాయి. అయితే, చెక్కు క్లియరెన్స్, డిమాండ్ డ్రాఫ్ట్, పాస్‌బుక్ అప్‌డేట్‌లు వంటి కొన్ని సేవలు బ్యాంకు శాఖల ద్వారా మాత్రమే సాధ్యమవుతాయి. అందుకే ఈ పనులను సకాలంలో పూర్తి చేయడం మంచిది.

# సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే, గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తా....

కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి స్వప్న మురళి హామీ....

**ఆలేరు డిసెంబర్ 4. (అఖండభూమి న్యూస్):** గ్రామ సర్పంచ్ గా ప్రజలు ఆశీర్వదించి, గెలిపిస్తే గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దూసరి స్వప్న మురళి గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గుండ్లగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా బరిలోకి దిగిన ఆమె పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి, తనకు సర్పంచుగా అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. గ్రామంలో పెండింగులో ఉన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని ఈ సందర్భంగా ప్రజలకు చెప్పారు. గ్రామానికి ప్రధాన అడ్డంకిగా ఉన్న రైల్వే గేటు సమస్యను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సహకారంతో ఆరు నెలల్లోనే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండలంలోనే ఉత్తమ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా ప్రజల సహకారంతో కృషి చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు....

# క్షతగాత్రుడిని పరామర్శించిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు



**ఆలేరు డిసెంబర్ 4.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామానికి చెందిన దూడల ఉప్పలయ్య ఇటీవల జనగాం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రమాదంలో గాయపడి, తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ పార్టీ నాయకులతో కలిసి, ఉప్పలయ్య నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన ఉప్పలయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కళ్ళెపు అడివయ్య, టంగుటూరు తాజా మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, ప్రగతిశీల యువజన సంఘం నాయకులు ఎలగందుల సిద్ధులు, కళ్లెపు మధుసూదన్, ఉప్పలయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559